గత కాగడాలో 'రంగుటద్దాలు తీసేయ్' అనే వ్యంగ్య (నాటిక) చదివాను. చాల బాగుంది, మీ కేం అనుకోనంటే ఒకమాట చెప్తాను. అందులో 'హీరో' అనే అతడు అక్కినేని నాగేశ్వరరావు అని, 'అక్కినేని' అనుపాత్ర కాగడా శర్మ దనీ మేము భావిస్తున్నాము. ఏమైనప్పటికీ అత్యుత్తమ కళాకారుడు. అయిన అక్కినేని నాగేశ్వరరావు ఇప్పటికి గడిపిన జీవితాన్ని వదలి అందరిని ఆదరిస్తూ ఆశేష ప్రజానీకం యొక్క ఆదుగుజాడలలో నడుస్తూ వారి ఆదరాభిమానాలను పొందుతారని ఆశిస్తూ, కంకణం కట్టుకుని, ముందడుగు వేసారు. ఒకవ్యక్తి చెడుత్రోవను పోతుంటే, అతనిని పెడత్రోవ పోకుండా కాపాడ కూడదా? మనిషిని చెడుత్రోవప పంపుట సులువు. కాని మంచిగా చేయుటకు, యెంతో కాలము, శ్రమా ఖర్చు అవుతాయి. కాని ఇలా యింకా హీరోపై ఎంతకాలం వ్రాస్తారని ఆయన అభిమాని విశ్వనాథశర్మ వ్రాయటం శోచనీయంగా వుంది.

తటవర్తి సత్యశివులు
సూర్యాపేట

### నటన గురించి కాదు -గుణ గణాలను గురించి

ఈనాడు నాగేశ్వరరావు ఉత్తమ నటుడు. కాగడా శర్మగారు కూడా కాదనడం లేదు. నాగేశ్వరరావు ఉత్తమనటుడు. బాగా ఆర్థికస్థోమత కలవాడు కనుక అందరూ ఆయన్ని ఛత్రాజాలలాగ పొగడాలా? ఆయన డబ్బుకు, ఆయన పొజిషన్‌కు భయపడి అందరూ ఆయనకు వందిమాగధులు కావాలా? ఉన్న లోపాల్ని కప్పిపుచ్చి లేని సద్గుణాలను కల్పించి ఆయన్ని పొగుడుతూ కాలక్షేపం చెయ్యాలా?

నిష్పక్షపాతంగా, నిర్భయంగా, ఆయనలోని లోపాల్ని నిజంగా విమర్శిస్తున్నారు శర్మగారు. యిందులో ఆవా స్వలికతగాని పక్షపాత దృష్టిగానీ నాకేమీ కనిపించలేదు.

నాగేశ్వరరావు ఉత్తమనటుడే కావచ్చు. అంతమాత్రం చేత తను అందరి కన్నా అధికుడనని అనుకోవచ్చునా? నాగేశ్వరరావును తలదన్నిన ఉత్తమనటులు [illegible] ఎందరో [illegible] ఆటుంతా [illegible] ఏ ఒక్క [illegible] ఎంత [illegible] లేనం [illegible] కడిగుడ్డత [illegible] టాడు! జర్నలిస్టుల [illegible] అవలంబించి! తన ప్రగతికి పురోగతికి ఎంతో పాటుపడిన జర్నలిస్టులను చూపవలసిన కృతజ్ఞత యిదేనా?

నటనతో [illegible]

పొందిన నటుడు మరెవ్వరు' లేరని, 'ఆటువంటి వ్యక్తిపై కాగడా కారాలు, మిరియాలు నూరడం మొదలగునవి బాగు లేవ'ని అక్కినేనిపై కాగడా రాతల పరమార్థ మేమిటో తెల్పమనీ అన్నారు. బాగుంది శ్రీ నాగేశ్వరరావు మనకున్న ఉత్తమ నటులలో ఒకరని వొప్పుకుంటాను. కాకపోతే విశ్వనాథశర్మవంటి వారి దృష్టిలో అక్కినేనివంటి నటుడు మరెవ్వరు లేకపోవచ్చు! అంతమాత్రాన విమర్శలకు గురిచెయ్యడం బాగులేదనడం నాకేమీ నచ్చలేదు. ఆదీకాక కాగడా ఎల్లప్పుడు చదివే నేను అక్కినేని నటన విమర్శించబడడం చూడలేదు. శ్రీ కామేశ్వరశర్మగారు అక్కినేనిపై వ్రాసిన విమర్శలు ఏవీ సబబు తప్పినగా లేవు. ఆమాట నేనేకాదు ప్రతిఒక్కరు (నాగేశ్వరరావు అభిమానులుకూడా) ఘంటాపథముగా ఒప్పుకోగలరు.

(1) 'నూతన నటీనటులు' అని శ్రీ అక్కినేని ఆంధ్రప్రభ వీక్లిలో వ్రాసిన వ్యాసము శ్రీ విశ్వనాథశర్మవంటివారు చదివేవుంటారు. అందులో శ్రీ అక్కినేని క్రొత్తవారు రావడానికి చెప్పిన ఏర్పాటు ఎలాగుందో చూశారా? నూతన నటీనటులు తాము నాటకాలు ఆడేచోటుకు పెద్దవారిని ఆహ్వానించి వారి దృష్టిపథములో పడాలిట! (తనంతటివారిదృష్టిలో అని చెప్పలేదు ఆయన ధర్మమా అని) భేష్!! ఎంత చక్కని ఏర్పాటు!!! నూతనులకు స్థానమిస్తున్న సంస్థలన్నీ ఇలాగే యిస్తున్నాయి కాబోలు అక్కినేని దృష్టిలో! దీనిమీద కాగడాలో లేచిన 'దుమారము'నకు శ్రీ మధుసూదనరావుగారు జోక్యము కల్గించుకొని అన్నపూర్ణాలో క్రొత్తవారికి అవకాశం యివ్వకూడదనే అభి[illegible]యం తమకెంతమాత్రము లేదని, [illegible]నా నటీనటులను ఎన్నుకొనే [illegible]వ్యత తనదేనని తమ అన్నపూర్ణా[illegible] రెండు భాషలకు పనికివచ్చే [illegible]గల' పెద్ద నటీనటులనే తీసుకొం[illegible]మని సెలవిచ్చారు!

[illegible] నిడివిమీద శ్రీ అక్కినేని, మధుసూదనరావుల అభిప్రాయములు పత్రికలన్ని ఘనముగా ప్రకటించేయి.

(2) ఇక్కడ పాట, అక్కడ ఆట, హాస్యంలేకుండా, టెంపో చెడకుండా,

మిగా విమర్శ...
విమర్శలు చూసి విధి ఆగ్రహించ లేదని తెలుస్తూనే వుంది. సలహాలు అచ రిస్తున్నారని అనుకుందాం. ఆచరించ లేకపోతే ముమ్మందు ఆచరిస్తారని ఆశిద్దాం. కాగల కార్యాన్ని గంధర్వులే తీరుస్తారు. ఆయన గొప్ప స్వార్థమున్న బుద్ధి కలవారు. వెనకటికి ఓ దేశికర గారు కోపగించి ఏదో శెలవిచ్చారు. పాపం శమించుగాక! ఈ విమర్శ లలో 'కాగడా'కి గాని, శర్మకు గాని ఏవిధమైన ఈర్ష్య, స్వార్థమూ వున్నట్లు అనుకోడానికి అవకా

చేత (శ్రేయోభిలాషిగా సహృ దయతతో కాగడా చేసిన విమ ర్శలు అక్కినేనిగారి పురోభి వృద్ధికే తోడ్పడుతాయనడంలో సందేహం లేదు. కాన శ్రీ విశ్వ నాథ శర్మగారు అపోహపడ్డారని పిస్తోంది. వారి అపోహలను, సందేహా లను (25-9-61) కాగడా తీర్చిందని భావిస్తున్నాను.

-బి. భగవంతరావు
ఉప్పలాడ (ఒరిస్సా)


అసంబద్ధమైన జవాబులువచ్చాయి, అందులో కొన్నిటిని మాత్రమే సలాన్ని బట్టి యిక్కడ ప్రచురిస్తున్నాము. పాఠకులోకం చూపు తున్న విజ్ఞాన శీలానికి ఎంతో ఆనందిస్తూ వీలు వెంబడిని తక్కినవి కూడా ప్రచురించగలమని తెలుపుటకు ఆనందిస్తున్నాము. సం॥కా

## ఉత్తమ నటుడే

శర్మాజీ,

గత కాగడాలో 'రంగు టద్దాలు తీసేయ్' అనే వ్యంగ్య (నాటిక) చదివాను. చాలా బాగుంది, మీరేం అనుకోనంటే ఒకమాట చెప్తాను. అందులో 'హీరో' అనే అతడు అక్కినేని నాగేశ్వరరావు అని, 'అక్కి నేని' అను పాత్ర కాగడా శర్మ దని మేము భావిస్తున్నాము. ఏమైనప్పటికీ అత్యుత్తమ కళాకారుడు, ఆయన అక్కినేని నాగేశ్వరరావు ఇప్పటికి గడిపిన జీవితాన్ని వదలి అందరిని ఆదరిస్తూ ఆశేష ప్రజానీకం యొక్క అడుగుజాడలలో నడుస్తూ వారి ఆద రాభిమానాలను పొందుతారని ఆశిస్తూ,

శృంగారకవి భానుశ్రీ
తాడేపల్లి గూడెం.




## కాదని అనలేము

విశాఖనుంచి శ్రీ తాత విశ్వనాధ శర్మగారు మొదలు, కాగడా పలువు బడిని వేనోళ్ళతో పుతించి, స్తోత్రం చేసారు. వారు అనినా, అనకపోయినా చీకటిని పారద్రోలి వెలుగును ప్రసాదించే అమూల్య పత్రిక కాగడా అని నాలాటి, వారి లాటివారు అనకతప్పదు. కొందరు గంభీరంగా వాదించినా, లోలోన పొగదేవారుకూడా వున్నారు. పిదప 'విశాఖ' వా స్తవ్యులు నాగేశ్వర రావు బంటును (అభిమానుడు) కాదని వాదిస్తునే వారిని వెనకవేసుకొని రావటంలో అంతరార్థ మేమిటో? కాగడా శర్మగారు అన్నట్టు హీరో మంచినటుడే గాక కళాపోషకులు, దయార్ద్ర హృదయులు (కొందరు మాత్రమే వుంటారు.) మానవజన్మ పొందిన ప్రతీ వ్యక్తిలో ఏవో కొన్ని దుర్గుణాలు వుండక తప్పదు. కాదని ఎవరూ అనలే రనుకుంటా.

'మేడిపండు చూడ మేలిమై యుండును, పొట్టవిచ్చి చూడ పురుగులుండు' అనే సామెత తెలియనివా రుండరు.

సహజంగా నాగేశ్వరరావు మన సత్వం ఆదోవిధమైనటువంటి. అభిమానులను, ప్రజానీకాన్ని గౌరవించడం తన గౌరవానికి భంగమని భావించే వ్యక్తి' అని పలువురు అంటున్నారు. అనుకుంటున్నారు కూడా. ఈ విషయం నాగేశ్వరరావు అభిమానులకంట కింపుగా వుంటుంది.

మన స్తత్వాన్ని బట్టబయలు చేయడానికి కాగడా శర్మగారు కావచ్చు. అంతమాత్రం చేత తన అందరి కన్నా అధికుడనని అనుకో వచ్చునా? నాగేశ్వరరావును తలదన్నిన ఈ ఉత్తమనటు ... ఎందరో ఉ... ఆటుంకారా... ఏ ఒక్క... ఎంత... లేదంటే... కడిగుడలలో ... టాడు! జర్నలిస్టుల ... అనవసినది! తన ప్రగతికి పురోగతికి ఎంతో పాటుపడిన జర్నలిస్టులను చూప వలసిన కృతజ్ఞతయిదేనా?

నటులలో చేకూరు గొప్ప తనం చూపవలసింది. ప్రవర్తనలో కూడా:

తనమీద ఎంతో అభిమానంతో ఎక్కడెక్కడ నుండో తనను చూడా నికే వచ్చే వాళ్ళని సరిగ్గా పలుకరించరని ఎంతో మంది చెప్తారు. తన ఈ ఉచ్ఛస్థితికి కారకులైన ప్రజల్ని యిలాగేనా గౌరవించడం? యిదేనా వాళ్ళకు చూపే కృతజ్ఞత?

'అహంకారం అధఃపతనానికి మెట్టు' శ్రీ నాగేశ్వరరావు దీన్ని గుర్తించుకోవడం చాలా మంచిది. శ్రీ నాగేశ్వరరావుపై కాగడా శర్మ గారు చేస్తున్న విమర్శలు ఆయన అభ్యున్నతికి కారణాలు. కానీ దురదృష్టవశాత్తు శ్రీ నాగేశ్వరరావు వీటిని సరిగ్గా విశాల హృదయంతో అర్థం చేసుకోవటంలేదు. తనపై వచ్చిన విమర్శల్ని విశాల హృదయంతో స్వీకరించటమే ఉత్తమ లక్షణం. అలాగాక ఆ విమర్శలపై కారాలు మిరియాలు నూరితే ఆ విమర్శలు మరీ విజృంభిస్తాయి. దబ్బుందన్న ధీమాతో అందరి నోళ్ళు నొక్కగలం అనుకోవటం అవివేకం.

కాగడా శర్మగారి విమర్శలు నాగేశ్వరరావుగారి నటన గురించి కాదు. ఆయన గుణగణాలను గురించి. కనుక నాగేశ్వరరావుగారి అభిమానులెవ్వరూ ఈ విమర్శల గురించి బాధపడ నక్కర లేదు. కాగడా శర్మగారు నాలాంటి వారు చేసే విమర్శల్ని రంగుటద్దాలతో గాక మామూలు అద్దాలతో చదివి, సహృదయంతో స్వీకరించమని నా అభ్యర్థన.

హెచ్. శ్రీనివాసరావు
నెల్లూరు.

## ఆదరణ శూన్యులు

గత కాగడాలో శ్రీ విశ్వనాధ శర్మగారి లేఖ చదివాను. అందులో వారు 'శ్రీ అక్కినేని చిత్రాలు పరికిస్తే ఆంధ్రుల ఆదరాభిమానములు ఇంతగా

... కాగడాలో లేదిన 'దుమారము'వల్ల శ్రీ మధుసూదనరావుగారు జోక్యము కల్గించుకొని అన్నపూర్ణాలో కొత్త నారి ... ఆ కాలం యివ్వవలదని ఈ అభి... తను కెంతమాత్రము లేదని, ... నటీనటులను ఎన్నుకోనే ... తన వలెనని తను అన్నపూర్ణా ... అందు భాగమునని పనికివచ్చే ... పెద్ద నటీనటులనే తీసుకొం... ని సెలవిచ్చారు!

నిడిమిరాద శ్రీ అక్కినేని, మధుసూదనరావులు అభిప్రాయములు పత్రికలన్నీ ఘనముగా ప్రకటించేయి.

(2) ఇక్కడ పాట, అక్కడ ఆట, హాస్యంలేకుండా, టెంపో చెడకుండా, పూరికే పెంచుకొంటూపోకుండా, 12 వేల అడుగుల్లోనే చిత్రాన్ని నిర్మించ వచ్చునని అభిప్రాయపడిన శ్రీయుతులు అక్కినేని, మధుసూదనరావులు తమ సంస్థలో నిర్మించిన ఏచిత్రాన్ని పైన చెప్పిన ఆట, పాట, చెత్త హాస్యము పెంచుకుంటూ పోకుండా తీశారు? ఏ అన్నపూర్ణా చిత్రము 17000 అడుగులకు తగ్గింది?? పై చెప్పినవన్నీ అనవసరమని సెలవిచ్చినవారు ఎందుకు అలా తీస్తున్నారు? పోనీ వారు ఏ చిత్రాన్ని 12000 అ॥లతో చెత్త హాస్యము, అట, పాట లేకుండా కథను అనవసరముగా పెంచకుండా తీస్తారో ఎదురు చూద్దాం. అపుడే వార్ని మెచ్చుకొందాం.

అక్కినేని వంటి నటుడు తను చెయ్యని, చెయ్యలేని మాటలను ఎందుకు సెలవిస్తున్నారు! 'లక్ష్య' మన్నది ప్రతి మనిషికి వుంటుంది. 'ఆచరణ' అన్నదే కష్టము. అదే మన అక్కినేనికి లోపించింది. కనుక శ్రీ అక్కినేని తను ఆచరించని పనులు చెప్పనపుడు, 'సొంత డబ్బా' తగ్గించుకొన్నపుడు కాగడాయే కాదు ఏపత్రికా విమర్శించదు. అక్కినేని అభిమానులూ అయినా కూడా ఇది గుర్తిస్తే మంచిది. అపుడు శ్రీ అక్కినేని ఉత్తమ నటుడేకాక, నటులకే ఆదర్శప్రాయుడవుతాడంటే ఆశ్చర్య పడనక్కర్లేదు. పాఠకులు, అక్కినేని అభిమానులు నా లేఖ సహృదయముతో అర్థము చేసుకోవల్సింది అని కోరుతున్నాను.

ముదిగంటి చిరంజీవిరావు
విజయనగరం.

---

కాగడా చాలా బ్రహ్మాండం. బ్రహ్మానందం. 'రంగుటద్దాలు తీసెయ్' సాహసోపేతమైన రచన. అందుకు నా హార్టీ కంగ్రాట్యులేషన్స డియర్!

కృష్ణకుమార్ –
నెల్లూరు,

# పాఠకుల లేఖలు

### హితోక్తి

‘మధురకవి’ (ఈ బిరుదెవరు ఇచ్చారో నాకు తెలియదు) నాగేశ్వరరావు ‘జగదేకవీరుని కథ’ చిత్రముపై వ్రాసిన పద్యమును గత ‘కాగడా’ సంచిక యందు జూచితిని. ఆ పద్యము లక్షణ విరుద్ధముగ నుండుటయే గాక అసభ్యముగ నున్నది. ‘బి, సరోజయు మదన సౌఖ్యలక్ష్మి మాకు గూర్చె’—ఈ మాటలు అనీతికరములే గాక క్షమింప రానివి. ఇకనైనా తెలిసికొని ఇట్టి తప్పులు మున్ముందెప్పుడు పై ‘కవి’గారు చేయరని తలుస్తాను.

—కుమార్ ఏలూరు

### విచారకరం

ఆర్యా,

మన చిత్రాలు దినదినానికి దిగజారి పోతున్నాయి. దీనికంతా ముఖ్యకారణం నిర్మాతలు. ఊహాలోకాల్లో విహరిస్తూ ప్రజలకు ఎలాంటి చిత్రాలు కావాలి అన్న విషయాన్ని లోతుగా ఆలోచించక వారికి తోచిన అభిప్రాయాలతో అభిరుచుల్తో నిర్మించి విడుదలచేయడం. మొదటి రెండు వారాల్లోకే తిరిగి డబ్బాలు ఆఫీసుకు చేరడం. నిర్మాతలు తెల్లమొఖంవేసి ప్రజల్ని నిందించుచూ కూర్చోవడం మామూలు అయిపోయింది. కాని వారు నిజంగా ప్రజలు చిత్రం ఎల్లాగ వుంటే చూచి ఆనందించి మనలను రెండవ చిత్రం తీయడానికి ప్రోత్సహిస్తారు అని ఆలోచించరు! నిజానికి వారు పెట్టిన పెట్టుబడితో లాభాలు ఎక్కువగా రావాలనే తంపుతో ... వారు చిత్రాలు నిర్మాణం చేయ... పూనుకొంటారు. ఆఖరికి నిర్మాణం... దిగాక వెర్రిమొర్రి హాస్యం కొంత... నొప్పిపుట్టే నాట్యాలు కొన్ని, యి... ముందు చూచిన పాత్రలనే తిరిగి మార్చి తమ చిత్రాలలో యిరికిం... కొన్ని కాపీ పాటలతో జతచేసి నిర్మించడంవల్ల ప్రజలకు ఆ చిత్రాలు రెండు వారాలకే యథాస్థానము చేరుతున్నాయి. ప్రస్తుతము తమిళ చిత్రాలు

గత కాగడాలో రంగుటద్దాలు, అంతర్యాలు, కలసివుంటే కలదు సుఖం సమీక్షలు చాలా బాగున్నవి. అందుచే పత్రికలు అమ్మకమునకు సరిపోలేదు. వచ్చే సంచికనుంచి మరో 100 కాపీలు అదనం పంపండి.

ఎ. శ్రీరామూర్తి ఏజంటు,
రాజమండ్రి.

25-9-61 కాగడా స్పెషల్ గా గ్రాండ్ గా చాలా బ్రహ్మాండంగా వుంది. చెప్పనలవికాని మోతగావుంది. ‘అంతర్యాలు’ బ్రహ్మాండం! వాళ్ళ వాళ్ళ బ్రెన్‌లో దూరి వ్రాసినట్టున్నాయి. ఇదే స్టైల్‌లో కాగడా ఎప్పుడూ రావాలి.

విరల్,
పాండిచ్చేరి.

కాగడాద్వారా ఫిల్మ్ జర్నలిజంలోనే నూతన రీతుల్ని ప్రవేశపెట్టి మా అందరి అనన్యాభిమానాన్ని పుంజుకుంటున్న సంపాదకులు శ్రీ శర్మగారికి మా పట్టణ సినీ ప్రేక్షక సంఘం తరఫున ధన్యవాదాలందజేస్తున్నాను. స్వీకరించండి.


శృంగారకవి భాను శ్రీ,
తాడేపల్లిగూడెం.

ప్రియ సంపాదక మహాశయా! 25-9-61 కాగడాకొంగ్రొత్తరసవత్తర శీర్షికలతో మహదానందాన్ని గూర్చింది. ఆలస్యం కాకుండా పత్రిక విడుదల చెయ్యాలని ఎదురుచూస్తున్నాము.

సి. నాదముని,
తిరుపతి.

...వ్యక్తి. ... కాగడా ... లేరు ... విలువకట్ట ... అతి చక్కని ... మైన కలం మీది. ధైర్యంతో ముందడుగు వెయ్యండి మీకు ఏ లోటూ రాదు.

వై. వి. సత్యనారాయణ



వర్షాలు ముసురితే యీ వయస్సులో వున్నవాళ్ళ మనస్సులనిండా భావాలు కూడా ముసురుతాయి. ఆకాశంలోని ముసురుకీ - యీ భావాల ముసురుకీ చాలా తేడా వుంది. మేఘాల ముసురులో తగ్గిన ఆకాశకాంతి యీ వయస్సు మనస్సుల లోనూ ముఖాలలోనూ ఆవేశిస్తుంది. ఆ కళ్ళలో ప్రశాంతమైన అయస్కాంతశక్తి ఏర్పడుతుంది. నిలువు నిలువునా కోటిమమతలూ మాధుర్యాలూ పొంగుతూ వుంటాయి. వదనం తళతళలతో ఫెళఫెళలాడుతుంది. సీజనుతో వయస్సు కలిస్తే వచ్చే అత్యద్భుతరసాయనిక మార్పు యిది! త్వరలో విడుదలకానున్న ‘తండ్రులు కొడుకులు’లో కృష్ణకుమారి.

కాగడా మొదటినుంచి చివరవరకూ చదివేసేవరకూ వదిలిపెట్టలేము. యేమ్మెల్ గారి ‘అంతర్యాలు’, చాలా సరదాగా వున్నాయి. ఆలోచిస్తే అవన్నీ వాస్తవాలుగానే కనబడతాయి. నాకు శ్రీ రంగారావుగారి ఆంతర్యం ఎంతైనా బాగుంది. ఉత్తములు చేయవలసినపని అదే. సరోజాదేవి ఆంతర్యం బలేబలే తమాషాగా వుంది. ‘ఆ రంగుటద్దాలు’ అను శీర్షిక అక్కడక్కడ తప్పితే మొత్తంమీద చాలా హుషారుగావుంది పాఠకులకు. సరేపాలు పెట్టి సస్పెన్సులో పెట్టొద్దు బాబోయ్!

సూరెడ్డి వెంకటేశ్వరరావు-
విజయవాడ

మహాశయా! కొత్త శీర్షికలతో. నూతన రచనాపద్ధతులతో వెలువడిన గత కాగడా సంచిక ఎంతో ముచ్చట గొల్పింది. ‘ఆ రంగుటద్దాలు తీసెయ్, రచనలో ఎన్నో కొత్త విషయాలు

### బికారిరాముడు

జూలైలో సెట్స్‌కు వెళ్లిన సుఖీభవ వారి ‘బికారిరాముడు’ పూర్తవుతోంది, నవంబర్ విడుదల.


నాలుగు నెలల్లో పిక్చర్ తీయడం బ్రహ్మవిద్యకాదని, తగిన ఏర్పాట్లతో క్రమపద్ధతిలో వ్యాపారరీత్యా పనులు జరిపితే యిది సాధ్యమని నిర్మాత శ్రీ బి. ఆర్. నాయుడు నిరూపించారు. ఇందులో వారికి చేదోడు వాదోడుగా నిలబడి పై కృషిని విజయవంతంగా చేసిన సాంకేతిక నిపుణులయిన శ్రీయుతులు పాలగుమ్మి పద్మరాజు (రచయిత, దర్శకులు). మాధవ్ బుల్‌బులే (డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫీ),. అప్పారావు (కెమరామాన్), జోషి (ఎడిటర్), చలం (ఆర్ట్), గోపాలం (సంగీతం) గారవార్హులని చెప్పక తప్పదు.

చక్కటి ప్రొడక్షన్ వేల్యూస్, రస

## ‘మీ అనుగుసోదరిని - మీ అభిమానాన్ని ఎల్లప్పుడూ కాంక్షిస్తాను’-కాగడాకూ పాఠకలోకానికి బి. సరోజాదేవి అభినందనలు

ప్రియమైన కాగడా సంపాదకులకు,
మహాశయా!

గత దిన ప్రవర్ధమానంగా మీ పత్రిక పాఠకుల అనన్యాభిమానాన్ని పొందుతున్నందుకు ఎంతో ఆనందిస్తున్నాను. నేను శ్రీ ఎన్. టి. రామారావుగారి పాండురంగ మహత్మ్యంలో తొలిసారిగా తెలుగు తెరపై కనిపించినప్పుడు మీరు నేను ఎంతో వృద్ధిలోకి వస్తానని వ్రాశారు మీ సమీక్షలో ప్రత్యేక స్థలమిచ్చి. మీ వంటి అభిమానుల ఆశీస్సులు ఉండగా నేను ప్రముఖ తారగా ఉన్నత స్థాయికి వచ్చాను. మీ అభిమానము నాకు ఎప్పుడూ వుండ వలెను. పరిశ్రమలోని అందరి అభిమానులను ఎన్నటికీ మరచిపోను. ముఖ్యంగా సోదర తెలుగు ప్రేక్షకులు నాపై కురిపించే అభిమానం తల్చుకుంటుంటే నాకెంతో పులకించినట్టుగా వుంటుంది.



వతర సన్నివేశాలు, హృదయాలను కరిగించే కథా వస్తువు యీ చిత్ర విజయానికి తోడ్పడునని పిస్తాయి.

ఒక తల్లి కడుపున పుట్టిన కవలల్లో ఒకడు కురూపి, ఒకడు రూపసి (కాంతారావు) అల్లారు ముద్దుగా తల్లిదండ్రుల (జి. వరలక్ష్మి, సి.ఎస్.ఆర్.) అండలో పెరిగాడు. కురూపి (‘రక్తకన్నీర్’ నాగభూషణం) ఒక అనాథాశ్రమంలో బికారిగా పెరిగాడు. కాని రూపసి దుర్మార్గుడై, తల్లిదండ్రుల మనోవ్యథకూ, కుటుంబ విచ్ఛిత్తికీ కారణభూతుడయ్యాడు. కురూపి గుణవంతుడై, సర్వనాశనమై పోతున్న కుటుంబానికి రక్షకుడయ్యాడు. తల్లి అనురాగం కోసం తమ తహతహలాడిన బికారి. ఆ బికారికి తన సర్వమూ ధారపోసిన ఒక నర్తకి (రాజసులోచన) ఆ బికారి కోసం తెలియని ఆవేదన అనుభవించిన తల్లీ ఈ కథలో ప్రధాన పాత్రలు. నటీనటులు తమ తమ పాత్రలను అర్థం చేసుకొని చక్కగా నటించారు. ఇందులో మీనాకుమారి, సీత, బుష్యేంద్రమణి, మల్లాది సత్యనారాయణ వగైరాలు కూడా నటిస్తున్నారు. రమణారెడ్డి హాస్యం కొత్త ఫక్కీలో ఉంది.

పాటలు శ్రీయుతులు పద్మరాజు, ఆరుద్ర, మల్లాది రామకృష్ణశాస్త్రిగార్లు వ్రాశారు.

తెలుగు భాష ఎంత తియ్యనిదో తెలుగు వారి మనస్సులంత పవిత్రమైనవి. వారి అభిమానాన్ని ఇంతగా పొందగలగడం నా అదృష్టం. ప్రజలూ పరిశ్రమా యింతగా యింతగా నాపై ప్రేమను చూపుతుండగా యీ మధ్య కొందరు ఎవరో తెలుగు భాషకు చెందని సరోజాదేవిని తెలుగు తెరనుంచి బహిష్కరించండి అని ఒక ప్రచారం మొదలుపెట్టడం నాకు కించిత్తు కష్టాన్ని కలిగించింది. పరిశ్రమలో ప్రతి వారికీ అందరూ అభిమానులే అభిరుచి. అవ్యాజంగా ప్రేమ అభించినట్లుగానే నిష్కారణంగానూ కొందరి ద్వేషాలకో, అనాయకో గురికాక తప్పదు, అటువంటి వాటికి విలువ యివ్వక—సరోజాదేవి తమ అనుగు సోదరి అని తమ అభిమానాన్ని ఎల్లప్పుడూ కాంక్షిస్తున్నదని ఆంధ్ర ప్రేక్షకలోకానికి, నా అభిమానులకూ తెలియ జేయవలసిందిగా మిమ్మల్ని కోరుతున్నాను.

బి. సరోజాదేవి
మద్రాసు-20

ఎల్లాగ వుంటే చూచి ఆనందించి మనలను రెండవ చిత్రం తీయడానికి ప్రోత్సహిస్తారు అని ఆలోచించరు! నిజానికి వారు పెట్టిన పెట్టుబడితో లాభాలు ఎక్కువగా రావాలనే తం… వారు చిత్రాలు నిర్మాణం చేయ… పూనుకొంటారు. ఆఖరికి నిర్మాణం… దిగాక వెర్రిమొర్రి హాస్యం కొంత… నొప్పిపుట్టే నాట్యాలు కొన్ని, యి… ముందు చూచిన పాత్రలనే తిరిగి… మార్చి తమ చిత్రాలలో యిరికిం… కొన్ని కాపీ పాటలతో జత చేసి నిర్మించడంవల్ల ప్రజలకు ఆ చిత్రాలు రెండు వారాలకే యథాస్థానము చేరుతున్నాయి. ప్రస్తుతము తమిళ చిత్రాలు చూస్తే వాటిల్లో కొట్టవచ్చేటట్లు నూతన అంశాలు కనబడుతూ వున్నాయి. ఒకప్పుడు మన డైరక్టర్లు మన యాక్టర్లు, మన టెక్నిషియన్సు వారి చిత్రాలలో పనిచేయడమువల్ల వారు యిప్పుడు గొప్ప చిత్రాలు నిర్మిస్తూన్నారు. మనము ఎందుకు ఎక్కువగా కష్టపడి ఖర్చు చేయడం అనే దీర్ఘాలోచనానంతరం ఆ తమిళ చిత్రాలని డబ్ చేస్తోంది ఆంధ్రచిత్ర పరిశ్రమ అని నిరూపిస్తూన్నారు! ఈపరిస్థితి చాల విచారకరము! చిత్రపరిశ్రమే రూపుమాసిపోగల అవకాశం కల్గింది తస్మాత్ జాగ్రత్త.

వి. నాగభూషణం
తిరుపతి

## అభినందనలు

మీ పత్రిక విడుదల ఆలస్యమౌతోంది. ఎదురు చూడలేక కనులు కాయలు కాస్తున్నాయి. అభిమానులకు నిరుత్సాహం కలిగించడం తగదు.

టి. హెచ్. గోపాలకృష్ణ,
సూర్యాపేట.

కాగడా దేదీప్యమానంగా ప్రకాశిస్తోంది. ఈనాడు యింత అభిమానాన్ని పొందుతున్న సినిమా పత్రిక మరొకటి లేదు. చదువరులు ఎంత ఆనందపడుతున్నారో వర్ణించలేను. ఎడిటర్ గారూ! మీకు మీరే సాటి! సకాలానికి విడుదల చేస్తుండాలి.

ముట్నూరి శర్మ,
పార్వతీపురం.

గత సంచికలో అంతర్యాలు ఎంతో బాగున్నాయి. 'ఆ రంగు టద్దాలు తీసెయ్' రచన మరీ బాగుంది. దేవిక జవాబులకు ప్రత్యేకాభినందనలు.

ఎస్. లాల్ బాషా-
కాకినాడ

…శీర్షికలతో మహదానందాన్ని గూర్చింది. ఆలస్యం కాకుండా పత్రిక విడుదల చెయ్యాలని ఎదురుచూస్తున్నాము.

సి. నాదముని,
తిరుపతి.

…వ్యక్తి. …కాగడా …లేరు …విలువకట్ట …అతి చక్కని …తమైన కలం మీది. ధైర్యంతో ముందడుగు వెయ్యండి మీకు ఏ లోటూ రాదు.

వై. వి. సత్యనారాయణ
మద్రాసు 4.

మీ ఉజ్వలపత్రిక కాగడాకు గల లక్షలాది పాఠకుల్లో నేనొకణ్ణి. గత సంచిక నన్ను ఆనందాశ్చర్యాల్లో ముంచెత్తింది. వివిధ శీర్షికలూ రచనలూ అత్యద్భుతం. అత్యంతాకర్షణీయంగా నడిచాయి. కాగడా కలకాలం వర్ధిల్లాలి.

కె. కె. మూర్తి
బళ్ళారి

సంపాదక మహాశయా! కాగడా ఒక్కటే యథార్థానికి ఉజ్వల సినీ పత్రిక. మీవంటి ధైర్యసాహసోపేతులూ - అట్టికలం బలం అరుదు. కాగడా అంటే గొప్ప వెలుగు, నిజంగా.

యం. భానుమతి
పార్వతీపురం.

ఎడిటర్ జీ! గత సంచికలో 'ఆ రంగుటద్దాలు తీసెయ్' అన్న రచన ఎవరిదోగాని చాలా చక్కగా వాస్తవికంగా వుంది. ఆ రచయితకు నా కంగ్రాట్యులేషన్స్. ఏ శీర్షిక కాశీర్షికే పసందుగా వుంటున్నాయి. కాగడా జ్వాజ్వల్యమానంగా చిరంజీవిగా వర్ధిల్లాలి.

హెచ్. శ్రీనివాసరావు-
నెల్లూరు

ఆర్యా! గతసంచిక డేటుకు సక్రమంగా అందించారు, రంగుటద్దాలూ. అంతర్యాలూ, దేవిక జవాబులూ, ఎడిటర్స్ మెయిల్, మహ ముచ్చటగా వున్నాయి. జమున రాజీ విషయంలో యింత చక్కగా వ్యాఖ్యానించిన పత్రిక మరొకటి లేదు. మీకు మీరే సాటి,

బి. యి. లక్ష్మీనారాయణచెట్టి
ఎమ్మిగనూరు

శ్రీరంగారావుగారి అంతర్యం ఎంతైనా బాగుంది. ఉత్తములు చేయవలసినపని అదే. సరోజాదేవి ఆంతర్యం బలేబలే తమాషాగా వుంది. 'ఆ రంగుటద్దాలు' అను శీర్షిక అక్కడక్కడ తప్పితే మొత్తంమీద చాలా హుషారుగావుంది పాఠకులకు. సశేషాలు పెట్టి సస్పెన్సులో పెట్టొద్దు బాబోయ్!

సూరెడ్డి వెంకటేశ్వరరావు-
విజయవాడ

మహాశయా! కొత్త శీర్షికలతో. నూతన రచనాపద్ధతులతో వెలువడిన గత కాగడా సంచిక ఎంతో ముచ్చట గొల్పింది. 'ఆ రంగుటద్దాలు తీసెయ్, రచనలో ఎన్నో కొత్త విషయాలు తెలుసుకున్నాం. మీ సునిశితాభిప్రాయాలను యింత చాకచక్యంగా స్పష్టం చేయగలగడం ఎంతైనా విశేషం. దేవిక జవాబులు చప్పగా వున్నాయి. గత సంచికలో నిప్పురవ్వలు నీలిమెరుగులు శీర్షిక లేకపోవడం ఏదో కొంత వెలితిగానే తోచింది.

బి. భగవంతరావు-
ఉప్పలాడ ఒరిస్సా

గత కాగడా ఆతురతతో చదివేశాను. చాలా బాగుంది,

జి. కృష్ణమూర్తి-
కడప

డియర్ శర్మగారూ! ఏ నోటవిన్నా కాగడామాటే! కాగడాకు పాఠకుల్లో గల పలుకుబడికి నేనూ గర్వపడుతున్నాను, గతసంచిక వేడివేడి పకోడీలలా అయిపోయింది. మధురాతి మధురంగా ఆకర్షించింది. 'ఆరంగుటద్దాలు తీసెయ్' ముఖ్యాకర్షణ. వచ్చే సంచికకు ప్రేయసి రాకకై ఎదురుచూసే ప్రియులలా వేయి కళ్ళతో ఎదురుచూస్తాము.

టి. సత్యశివులు-
సూర్యాపేట.

గత కాగడాను వర్ణించలేము. వినూత్న రచనలూ, నూతన విషయాలూ ముగుల్ని చేస్తున్నాయి. 'రంగుటద్దాలు' - 'అంతర్యాలు' రచయితలకు హృదయపూర్వక అభివందనలు.

యం. విజయశంకరరావు
ఎమ్మిగనూరు

గత కాగడా రంగుటద్దాలు అంతర్యాలు, దేవిక జవాబులు వగైరా కమ్మకమ్మని శీర్షికలతో బూరెలు తింటున్నట్టుగా వుంది. ఎల్లకాలం యిలాగే నిత్యనూతనంగా వెలగాలి.

కె. పి. ఆర్. ప్రసాద్-
బి. ఎమ్. ఎస్. రావు, కర్నూలు


నాలుగు నెలల్లో పిక్చర్ తీయడం బ్రహ్మవిద్యకాదని, తగిన ఏర్పాట్లతో క్రమపద్ధతిలో వ్యాపారరీత్యా పనులు జరిపితే యిది సాధ్యమని నిర్మాత శ్రీ బి. ఆర్. నాయుడు నిరూపించారు. ఇందులో వారికి చేదోడు వాదోడుగా నిలబడి పై కృషిని విజయవంతంగా చేసిన సాంకేతిక నిపుణులయిన శ్రీయుతులు పాలగుమ్మి పద్మరాజు (రచయిత, దర్శకులు). మాధవ్ బుల్ బులే (డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫి),. అప్పారావు (కెమరామాన్), జోషి (ఎడిటర్), చలం (ఆర్ట్), గోపాలం (సంగీతం) గౌరవార్హులని చెప్పక తప్పదు.

చక్కటి ప్రొడక్షన్ వేల్యూస్, రస…బానికి రక్షకుడయ్యాడు. తల్లి అనురాగం కోసం తహ తహలాడిన బికారి. ఆ బికారికి తన సర్వమూ ధారపోసిన ఒక నర్తకి (రాజసులోచన) ఆ బికారి కోసం తెలియని ఆవేదన అనుభవించిన తల్లీ ఈ కథలో ప్రధాన పాత్రలు. నటీనటులు తమ తమ పాత్రలను అర్థం చేసుకుని చక్కగా నటించారు. ఇందులో మీనాకుమారి, సీత, ఋష్యేంద్రమణి, మల్లాది సత్యనారాయణ వగైరాలు కూడా నటిస్తున్నారు. రమణారెడ్డి హాస్యం కొత్త ఫక్కీలో ఉంది.

పాటలు శ్రీయుతులు పద్మరాజు, ఆరుద్ర, మల్లాది రామక్రిష్ణశాస్త్రిగార్లు వ్రాశారు.

…నిష్కారణంగాకూడా కొందరి ద్వేషాలకో, అసూయకో గురికాక తప్పదు. అటువంటి వాటికి విలువ యివ్వక-సరోజాదేవి తమ అనుగు సోదరి అనీ తమ అభిమానాన్ని ఎల్లప్పుడూ కాంక్షిస్తున్నదనీ ఆంధ్ర ప్రేక్షక లోకానికి, నా అభిమానులకూ తెలియ జేయవలసిందిగా మిమ్మల్ని కోరుతున్నాను.

బి. సరోజాదేవి
మద్రాసు-20



# నటన-శిల్పం

కళా రూపాలన్నింటికి శిల్పం ముఖ్యావసరం. అట్లాగే 'నటన'లో కూడా శిల్పం ఎంతో ప్రాముఖ్యత వహిస్తుంది. ఈ శిల్పంలో ప్రత్యేకత సంపాదించడమే నటుడికి కావలసిన ముఖ్యమైన లక్షణం. ఈ శిల్ప సాధనలో సిద్ధహస్తులవడానికి నటీనటులంతా తీవ్రంగా కృషి చేస్తూవుంటారు—వున్నారు.

భాష ముందు పుట్టింది, తర్వాత వ్యాకరణం సృష్టించబడింది – అలాగే అభినయం కూడా. పుట్టుకతోనే శిశువు అభినయించడం మొదలు పెడ్తుంది- "నటన" జన్మతః కలిగిన కళా అంశం- దానికి శిల్పరీతులు కల్పించబడి "నాట్య శిల్ప శాస్త్రం"గా ఉద్భవించింది. ఈ "శిల్పం" ఒక మహా సముద్రం.

ఆధునిక యుగంలో నవ్య రీతులలో "నటన" అనేక రూపాలతో విరాజిల్లుతోంది. "సినిమా రూపకం" యీ కళారూపాయిని ప్రజానీకానికి దగ్గరగా తీసుకువచ్చింది. భారత దేశానికి టెలివిజన్ వస్తే యిక అంతిమస్థాయి అందుకున్నట్లే – అంటే ప్రజల దినచర్యలో ఒక భాగంగా ఏర్పడుతుంది.

నాటక రంగం మాతృక – 'నటన'కి రంగస్థలి పాఠ్యశాల – ప్రాథమిక సూత్రాలు నేర్పేదే నాటకరంగం – నటుడు తాను నేర్చుకున్న అభినయ చమత్కారాలను "సినిమా" ప్రయోక్త లుపయోగించుకుంటారు. అంతే—

సినిమాల్లో నటిస్తే తెరమీద తన అందచందాలు ఎట్లా కనిపిస్తాయో తెలుసుకోవచ్చు. భౌతిక ఆకృతి పూర్తిగా దృగ్గోచరమౌతుంది. మామూలు ఫోటోలు చూసుకుంటే, లేకపోతే అద్దంలో చూచుకున్నంత మాత్రాన యీ సంపూర్ణత దృష్టికిరాదు.

నటుడు మొట్టమొదటిసారి సినిమాలో నటించి తనను తాను తెరమీద చూచుకున్నప్పుడు తారుమారవడం సహజం. కొన్ని యాంగిల్సులో చాలా అందంగా కన్పిస్తాడు – తన కంఠధ్వని పూర్తిగా మారినట్లు వినిపిస్తుంది.

సినిమా నటనలో ఒక సన్నివేశం యొక్క రక్తికి లైటింగ్ ఎఫెక్ట్సు-

ఒక సన్నివేశం ముక్కలు ముక్కలుగా విభజించి ఆయా సెట్లు నిర్మాణం చేసినప్పుడు తీయవలసి వస్తుంది. వీటిమధ్య కొన్ని మాసాల వ్యవధి వుండవచ్చు.

ఆ పరిస్థితుల్లో నటులు ఉద్రేక స్థాయిలను గుర్తులో వుంచుకుని కంటిన్యూయిటీ చెడకుండా నటించవలసి వుంటుంది. అసిస్టెంట్లు డ్రెస్ కంటిన్యూయిటీ, సన్నివేశాల వివరణ, యాక్టింగ్ కంటిన్యూటీలు చెప్పగలరుగాని ఉద్రేకాల స్థాయిలను మాత్రము నటులే జ్ఞప్తిలో వుంచుకుని తీరుతారు,

యీవిధంగానే అనేక సీన్లు యిష్ట మెచ్చినట్లు తీసేస్తుంటారు. సీను యొక్క ఆఖరుమాటలు మొదట్లోను మధ్యలో వుండేవి ఆఖరులోను, ఔట్ డోర్ ముక్కలు స్టూడియో ముక్కలతోనూ కలుపుతుంటారు. ఈ పరిస్థితుల్లో కూడా నటులు ఎమోషనల్ భావాలను జ్ఞప్తిలో వుంచుకోవలసి వుంటుంది.

డా॥ జి రాజారావు
(ఇండియన్ పీపుల్స్ థియేటర్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ)

యీ సందర్భంలో ఒకమాట చెప్పక తప్పదు – కొంతమంది నటులు వీరకమైన పాత్రలైనా సరే ఎన్ని సినిమాల్లో నైనా సరే నటించినా అభినయం నాలుగుపాదాలా ఒక్కలాగే వుంటారు. వేషధారణలో మార్పు కన్పించవచ్చునే కాని వారినటన – భావాలలో యెట్టి మార్పులు కన్పించవు. యీ తరగతికి చెందినవారికి ఏటువంటి బాధలూవుండవు. జ్ఞాపకం పెట్టుకోవలసిన అవసరాలు లేవు-వారి నటన ఆ స్థాయిల్లోనే చూడాలన్న ప్రజానీకం లేకపోలేదు- చిత్రంలో పేరుతో అవసరం లేదు, పాత్ర పేరుకూడా అవసరం. పుట్టుకతో పెట్టుకున్న పేరుచాలు – ఆ పేరే చలామణి ఔతూవుంటుంది.

విభిన్న ప్రకృతులను విభిన్న వేషధారణల్లో మానసికావేదనలు, లయ-తాళం మేళవించి హృదయ కుహరాల్లోంచి వచ్చే ఆవేదనలు వాచకంలో స్పష్టీకరిస్తూ ప్రేక్షక లోకాన్ని పులకాంకితులుగా చేయవలసిన సన్నివేశా

ఎరువు తెచ్చుకుంటారు. ఒక భాషలో తీసిన చిత్రం మరొక భాషలోకి తరుమా చేసే పద్ధతిని 'డబ్బింగ్' అంటారు. దీనికి 100 అడుగుల ఆప్రాంతంలో ఫిల్మ్ ముక్కలు లూపులుగా విభజించి తెరమీద నడుస్తున్నప్పుడు దానిని చూస్తూ హెడ్ ఫోన్ లో శబ్దాన్ని వింటూ తెరమీద నటించే వ్యక్తుల హావభావాలను దృష్టిలో వుంచుకుని తెరమీద వ్యక్తి మాట్లాడినట్లుగా మాట్లాడాలి. దీని రచనకూడా కష్టమే- క్లోజప్పుల్లో పెదవుల కదలికలు భాష మారినా యీ కొత్త భాషకు సరిపోయేట్లు వ్రాయాలి-చెప్పాలి-'పప్పు బఠమ'లు మాట్లాడినప్పుడు పెదవులు కలుస్తాయి-వాటిని యథాతథంగా తీస్కోవాలి. దీనికి కేంద్రీకరణ అవసరం-నటుడికి '(Concentration) కేంద్రీకరణ' పై అభ్యాస పాఠాలు అనేక రకాలుగా శాస్త్రకారులు సృష్టీకరించారు. ఇప్పుడు వాటితో అవసరంలేదు – ఒక డబ్బింగ్ చిత్రంలో పనిచేస్తే సరిపోతుంది. కేంద్రీకరణ – పరకాయప్రవేశాల్లో అనుభవం పొందవచ్చు.

ఈ రెండవ తరగతికి చెందిన నటీనటులు అజ్ఞాతవాసాన్ని అనుభవిస్తూంటారు. సాంకేతిక నిపుణులు తెరమీద కన్పించకపోయినా వారి పేర్లు విన్పిస్తాయి. కాని వీరికి ఆ అదృష్టంకూడా కొరవై పోయింది కేవలం ఉదరపోషణార్థమై సంవత్సరాలతరబడి యీ సాధనలో కాలం గడిపి అంతరించిపోవడమే వీరి ప్రాప్తి. ఏనాటికైనా కనుబొమ్మలు తెరమీద కన్పించే అవకాశం దొరుకుతుందేమోనన్న ఆశతో ఆకాశ సౌధాలు నిర్మించుకుంటూ కాలం వెళ్ళబుచ్చడమే వీరి కీర్తి కాంక్ష-

ముఖ్యంగా సినీ నటుల్లో పాత్ర పోషణపై కేంద్రీకరించవలసిన బాధ్యత రానురాను తీవ్ర పరిస్థితికి వెళ్ళిపోతూంది. సినీ నటీనటులు తమకండ్ల వెంబడి నీరు కార్చవలసిన సన్నివేశాల్లో అనేక తాపత్రయాలు పడుతున్నారు – ఉల్లిపాయకోసి కండ్ల దగ్గరుంచుకోడమో, 'స్పిరిట్ ఎమోనియా'ని వాసన చూడడమో, గ్లిసరిన్ చుక్కలు కండ్లలో వేసుకోడమో జరుగుతూంది. ఏది చేసినప్పటికీ కూడా విషాదరస ఉద్రేకాన్ని మనస్సులో తెచ్చుకొని యథాతథంగా కండ్లవెంబడి నీరుకారిస్తే వచ్చే ఎఫెక్టు లోపించవచ్చు. ఇతర మార్గాలులోప భూయిష్టాలు – ఐతే మొదటి టేకులో ఏడ్పు రావచ్చు- అట్టా ఎన్ని టేకుల్లో ఏడవమంటారు? అది సాధ్యమా అంటే – సాధ్యమే



ఈ వికసిత యౌవనాంగి తలలో తురుముకున్న ఆ పూలచెండులోని ప్రతి ఒక పువ్వు కోటిమర్మాలనూ శతకోటి మాధుర్యాలనూ వ్యాఖ్యానించగలవు. సినీతార బి. ఎ. దాకా చదువుకున్నప్పటికీ ఆ కల్చర్ యీ పరిశ్రమకు అణుమాత్రం అవసరంకాదని చాలామంది నిరూపించారు. పోతే తారకు కావలసిన క్వాలిఫికేషన్స్-హంగులూ – మనస్తత్వమూ వేరేగా వుంటాయి. అవి వంటబట్టించుకున్నవాళ్ళే యీ పరిశ్రమలో ముందుకు సాగుతారు. ఎల్. విజయలక్ష్మి చందమామావారి సిపాయి [illegible] ఆ చిత్రం విజయవంతం కాకపోయినా తమిళపరిశ్రమను పట్టుకుని ఆకర్షించి [illegible] తూ. కొన్ని హిందీచిత్రాల్లో కూడా నటిస్తోంది.

సినిమా వ్యామోహంలో పడి యిటు సినీమాల్లో అవకాశాలు దొరక్క అటు నాటక రంగానికీ దూరమై నిస్పృహ నిరాశ జీవితాల్లో సతమతమై పోతూవున్న నటీనటులు ఎంతోమంది యీ మద్రాసు మహా నగరంలో కన్పిస్తున్నారు – యీ జిజ్ఞాసలో వారు నేర్చుకొన్న కొద్ది నాట్య శిల్పం

రాజకీయ [illegible] పోతూంద [illegible] చేసిన సంగీత [illegible] సంఘటన తెలియజేస్తూ [illegible]

ఏది ఎట్లాపోయినా కళాకారుల బాధ్యతలు ప్రస్ఫుటంగా కన్పిస్తున్నవి. నానాటికి పెరిగిపోతున్నవి. వ్యవస్థ మారితేగాని అభ్యుదయం కన్పించదు-

## గుండమ్మ కథ

[illegible] విజయావారి గుండమ్మకథ షూటింగ్ [illegible] చకా సాగుతోంది. గుండమ్మగా సూర్యకాంతం పేరు పరిశ్రమలో మోతగావినిపిస్తోంది. ప్రస్తుతం జరుగుతున్న పని వేగం చూస్తే చిత్రం త్వరలోనే

సినీమాల్లో నటిస్తే తెరమీద తన అందచందాలు ఎట్లా కనిపిస్తాయో తెలుసుకోవచ్చు. భౌతిక ఆకృతి పూర్తిగా దృగ్గోచరమౌతుంది. మామూలు ఫోటోలు చూసుకుంటే, లేకపోతే అద్దంలో చూచుకున్నంత మాత్రాన యీ సంపూర్ణత దృష్టికిరాదు.

నటుడు మొట్టమొదటిసారి సినిమాలో నటించి తనను తాను తెరమీద చూచుకున్నప్పుడు తారుమారవడం సహజం. కొన్ని యాంగిల్స్‌లో చాలా అందంగా కన్పిస్తాడు - తన కంఠధ్వని పూర్తిగా మారినట్లు వినిపిస్తుంది.

సినీమా నటనలో ఒక సన్నివేశం యొక్క రక్తికి లైటింగ్ ఎఫెక్ట్సు - కెమేరా కాంపోజిషన్స్ - వగైరాలు ప్రధాన పాత్రలు వహిస్తాయ్ - నటించే వ్యక్తి వద్దికల్లో చేసిన మాదిరిగానే షేకింగ్‌లో చేయవలసివుంటుంది. అటు ఏమాత్రం జరిగినా యిటు ఏమాత్రం ధ్వనిలో మార్పులు చేసినా వక్రంగా కన్పిస్తాయ్ - చేతులు ఫ్రేంలోంచి తెగిపోయినట్లో - మాటలు అస్పష్టతగా విన్పించినట్లో జరుగుతుంది. స్టేజి నటనలో నటుడు తనకుతాను తగు జాగరూకుడై యితర వ్యక్తి లైటింగ్ నీడలు తనమీద పడకుండా తాను యితరులకు అడ్డురాకుండా తన కంఠధ్వని ప్రేక్షకుల హృదయాలలో జొచ్చుకు నేట్లు నటించాలి. సినీమాల్లో ఆయా విషయాలు చూచుకోడానికి సౌండ్ రికార్డిస్ట్ కెమేరామేన్, డైరెక్టర్ వగైరా సాంకేతిక నిపుణులు సాయపడ్తారు.

లాంగ్ షాట్సు క్లోజప్పుతో మార్పులు చేయవలసిన సందర్భాలలో నటులు తమ నటనా ఔచిత్యాలను లిప్తమాత్రం కూడా ఒడుదుడుకులు లేకుండా జ్ఞప్తిలో వుంచుకుని నటిస్తారు. పదియించిలు అటుయిటూ కదిలినా అవయవాన్ని కదిపినా కెమేరాలో ఫోకస్ తప్పి మొత్తం ఆ షాట్ నాశనం ఔతుంది.

రిహార్సిల్సు ఎక్కువగా చేసినప్పుడు "టేక్"లో ఉద్రేకస్థాయి అలిసిపోయినందువల్ల దెబ్బ తినవచ్చు. అందుకే అటువంటి సన్నివేశాలలో అలసటకి బానిసలు కాకుండా మనస్సులను చాలా ప్రశాంతంగా వుంచుకోడానికి నటులు అలవాటు పడ్తారు - అటువంటి నటులు సాంకేతిక వర్గం అభీష్టానుసారం ఎన్నిమార్లు రిహార్సిల్సు చెయ్యమన్నప్పటికి తడుకు బెణుకూ లేకుండా చేస్తూనే వుంటారు.

సినీనటులు ప్రత్యేకంగా జ్ఞప్తిలో వుంచుకోవలసిన మరో ప్రధానవిషయం వున్నది. సాంకేతికావసరాల గురించి కాని వారినటన - భావాలలో యెట్టి మార్పులు కన్పించవు. యీ తరగతికి చెందినవారికిఎటువంటిబాధలూవుండవు. జ్ఞాపకం పెట్టుకోవలసిన అవసరాలు లేవు-వారి నటన ఆ స్థాయిల్లోనే చూడాలన్న ప్రజానీకం లేకపోలేదు-చిత్రంకు పేరుతో అవసరం లేదు, పాత్ర పేరుకూడా అనవసరం. పుట్టుకతో పెట్టుకున్న పేరుంటే చాలు - ఆ పేరే చలామణి ఔతూవుంటుంది.

విభిన్న ప్రకృతులను విభిన్నవేషధారణల్లో మానసికావేదనలు, లయ-తాళం మేళవించి హృదయ కుహరాల్లోంచి వచ్చే ఆవేదనలు వాచకంలో స్పష్టీకరిస్తూ ప్రేక్షక లోకాన్ని పులకాంకితులుగా చేయవలసిన సన్నివేశాలకు న్యాయం కలుగజేస్తూ తాను నిలబడి ధరించేపాత్ర ఔచితిని పోషించుకుంటూ, క్యారెక్టర్ యాక్టర్‌గా రాణించి కళాశిల్పంలో సిద్ధత్వాన్ని పొందగోరే నటీనట సాంకేతిక మహోన్నత వ్యక్తులు లేకపోలేదు. అట్టివారికి ప్రజానీకం జోహార్లు అర్పిస్తూనే వుంది. వారి కీర్తి అజేయంగా వుంటూనేవుంది.

కొన్ని సన్నివేశాల్లో ఎన్ని టేకులుంటే అన్నిమార్లూ చెయ్యవలసిన పనే చేస్తూండాలి. ఆకలిగొన్న పాత్రధారికి భోజనం లభిస్తే గబగబా తినవలసిన సన్నివేశం వుంటుంది. అది ఒక టేకులో తింటే రుచికరంగా వుండవచ్చు. రెండవటేకులో రుచి అనుభవించకుండా తినివేయవచ్చు. మూడవ టేకులో లోపం ఎక్కువగా వుండవచ్చు. ఇక నాల్గవటేకులో ఏం జరుగుతుందో వేరే వ్రాయవలసిన అవసరం లేదనుకుంటాను!

ఇటువంటి సందర్భాల్లో ముందు జాగ్రత్తలు మెలకువలు తీస్కోవలసి వుంటుంది సినీ నటులు. ఈ బాధలు స్టేజి నటులు పడవలసిన అవసరంలేదు-ఎందుకంటే తప్పో ఒప్పో 'ఒకటే టేకు' వుంటుంది గనక.

ఇక పోతే సినీ నటీ నటులలో రెండవ తరగతికి చెందిన వర్గం ఒకటి వున్నది. వార్ని డబుల్స్—డూప్లికేట్సు—డ్యూప్సు—నేపథ్య గాయకులు—డబ్బింగ్ ఆర్టిస్టులు అంటారు:-

సర్జన్ వేషధారి ఆపరేషన్ చేసే సన్నివేశంలో స్కాల్‌పుల్ (కత్తి) పట్టుకోడం క్లోజప్ తీయవలసివుంటే-అలవాటున్న చెయ్యి అవసరం-దాన్ని తీస్తారు. అట్లాగే గుఱ్ఱపుస్వారి - కత్తిసాములు - ఈత మొదలైనవి లాంగ్ షాట్స్ బేక్ షాట్స్‌లో డూప్స్‌ను పెట్టి తీస్తారు. పాడగల నటీనటులు బహుకొద్దిమంది వున్నారు. యితర నేపథ్య గాయకుల కంఠాలు అప్పుడు బాధ్యత రానురాను తీవ్ర పరిస్థితికి వెళ్ళిపోతూంది. సినీ నటీనటులు తమకండ్ల వెంబడి నీరు కార్చవలసిన సన్నివేశాల్లో అనేక తాపత్రయాలు పడున్నారు - ఉల్లిపాయకోసి కండ్లదగ్గరుంచుకోడమో, 'స్పిరిట్ ఎమోనియా'ని వాసన చూడడమో, గ్లిసరిన్ చుక్కలు కండ్లల్లో వేసుకోడమో జరుగుతూంది. ఏది చేసినప్పటికీ కూడా విషాదరస ఉద్రేకాన్ని మనస్సులో తెచ్చుకొని యథాతథంగా కండ్లవెంబడి నీరుకారిస్తే వచ్చే ఎఫెక్టు లోపించవచ్చు. ఇతర మార్గాలలోప భూయిష్టాలు - ఐతే మొదటి టేకులో ఏడ్పు రావచ్చు-అట్లా ఎన్ని టేకుల్లో ఏడవమంటారు? అది సాధ్యమా అంటే - సాధ్యమే అని చెప్పక తప్పదు - కొంతమంది నటీనటులు విషాదరస సంగీతాన్ని ప్రక్కన పెట్టుకుని ఆ మూడ్సు తెప్పించుకుంటూరు-మరికొంతమంది వారి జీవితంలో ఒక విషాద సంఘటన జ్ఞప్తికి తెప్పించుగుని కండ్లవెంబడి నీళ్ళు బలవంతంగా తెప్పించుకుంటారు. ఈ పద్ధతులు కూడా సక్రమమైన పద్ధతులు కావనే శాస్త్రకారులు నిర్ణయించారు.

చిత్రంయొక్క యితివృత్తాన్ని మనస్సులో వుంచుకొని సన్నివేశంయొక్క ప్రాధాన్యతపై కేంద్రీకరణ చేసి తాను నటించే పాత్రయొక్క పరిమితులన్నింటిని సంపుటీకరించుకుని పంచజ్ఞానేంద్రియాలను కదలించి పంచ కర్మేంద్రియాల చలన ప్రతిచలనాలను ఒక్కుమ్మడి ఆచరణలోకి తీసుకవచ్చి పాత్ర పోషణలో జీవిస్తూ సంపూర్ణ న్యాయం కలగజేసుకుంటూ నడిస్తే ఎన్ని టేకుల్లోనయినా సరే కండ్లవెంబడి నీళ్లు తెప్పించవచ్చు—"నాట్యశాస్త్రం"లో సిద్ధిని సంపాదించినవారికి యిది చాలా సులువు-ఇదీ సక్రమమైన మార్గం. కళ్ళవెంబడి నీళ్ళతోపాటు విషాదరస సాత్వికాభినయ ముఖవర్చస్సుల్లో సూక్ష్మమయిన కదలికలన్నీ క్లోజప్పుల్లో చూపించవచ్చు - ఇది చూచిన ప్రేక్షకులు తమ్ముతాము మర్చిపోయి తన్మయత్వం పొందుతారు. నాట్య శిల్పం కనిస్తుంది.

ఇదే నటనా శిల్పంయొక్క మూల సూత్రం- దీనికి నటీనటవర్గం తీవ్ర కృషి చేస్తూనే ఉంది-దీనికి మాతృక "నాటక రంగస్థలి" అని ముందుగానే యీ వ్యాసంలో సంబోధించబడింది - ఎన్ని సినిమాల్లో నటిస్తున్నా అటు నాటక రంగాన్ని మరువకుండా యథోచితంగా సాధనలో వుంచుకుంటున్న సినీ నటులు లేకపోలేదు. అయితే నేటి యువ నటుల్లో ఒక లోపం కన్పిస్తూ వున్నది.

ఈ వికసిత యౌవనాంగి తలలో తురుముకున్న ఆ పూలచెండులోని ప్రతి ఒక పువ్వు శతకోటి మాధుర్యాలనూ వ్యాఖ్యానించగలవు. సినీతార బి. ఎ. దాకా చదువుకున్నప్పటికీ ఆ క్వాలి[illegible] యీ పరిశ్రమకు అణుమాత్రం అవసరంకాదని చాలామంది నిరూపించారు. పోతే తారకు కావలసిన క్వాలిఫికేషన్స్-హంగులూ - మన స్తత్వమూ వేరేగా వుంటాయి. అవి వంటబట్టించుకున్నవాళ్ళే యీ పరిశ్రమలో ముందుకు సాగుతారు. ఎల్. విజయలక్ష్మి చందమామావారి సిపాయి[illegible] ఆ చిత్రం విజయవంతం కాకపోయినా తమిళపరిశ్రమను పట్టుకుని ఆకర్షించి[illegible]తూ - కొన్ని హిందీచిత్రాల్లో కూడా నటిస్తోంది.

సినిమా వ్యామోహంలో పడి యిటు సినిమాల్లో అవకాశాలు దొరక్క అటు నాటక రంగానికీ దూరమై నిస్పృహ నిరాశ జీవితాల్లో సతమతమై పోతూ వున్న నటీనటులు ఎంతోమంది యీ మద్రాసు మహా నగరంలో కన్పిస్తున్నారు - యీ జిజ్ఞాసలో వారు నేర్చుకొన్న కొద్ది నాట్య శిల్పం కూడా మటుమాయమై పోయి నాట్యకళకే దూరమైపోవడం జరుగుతూంది.

ఈ పరిస్థితి మారాలి అని అందరూ ఆశిస్తున్నారు, "నాట్యకళ"కి తమ జీవితాలను అంకితం చేసిన వ్యక్తులు బాధపడవలసిన అవసరం కన్పించదు. ఈ దోషం వ్యక్తిగతంగా ఆలోచనలు సాగించినందువల్ల వచ్చే ప్రమాదం. అంతే, కళ అనేది సమిష్టికృషి - యీ లలితకళా రూపకాలు అనేక విధాలు-సంగీతం - నాటకం - నృత్యం - సినీమా యింకా అనేకం. అవన్నీ కూడా విశాల దృష్టితోనే చూచుకోవాలి. ఒకదాని కంటే ఒకటి పెద్దదనికాని, గౌరవాగౌరవాలని కాని, హెచ్చుతగ్గులని కాని అనుకోడం మానుకోవాలి.అప్పుడే కళాకారులకు మార్గం, సౌలభ్యమవుతుంది. సమిష్టి ఆలోచనలు కేంద్రీకృతమై, ఐక్యత ఆచరణయోగ్యమై, మంచి ఫలితాలు వస్తవి.

కళల్లో పుట్టి, కళల్లో పెరిగి, కళల్లో కష్టాలుపడి, కళల్లో నిపుణత్వం సంపాదించి, కళల్లో లక్షలార్జించి కళానిష్ణాతులుగా వెలుగొంది ఉదారులుగా మ్యునిసిపాలిటీలకు ప్రభుత్వాలకు, సత్రములకు కళాశాలలకు దేవాలయాలకు యింకా ఎన్నో పబ్లిక్ సంస్థలకు విరాళాలు యిచ్చే మహానటులు లేకపోలేదు వాటితోపాటు తమ వర్గాన్ని చైతన్యవంతులను చేసే నాటక మందిరాలను, నాట్యకళాశాల స్థాపనలను, యింకా కళకు సంబంధించిన క్రియేటివ్ నిధులను ప్రోత్సహించడంకూడా వారి విధియైయున్నది. వారి ఆత్మలకు సంతృప్తి కూడా కల్గితీరుతుంది-

మన జాతీయ ప్రభుత్వం కళలను ప్రోత్సహించడానికి, కళాకారులకు ఉపాధి కల్పించడానికి నాటక అకాడమీలు, సాహిత్య సంగీత అకాడమీలు స్థాపించి కోట్ల రూపాయలు కేటాయించింది. కాని ఆ ధనం ఎక్కువ వంతు రాజకీయ[illegible] పోతూండ[illegible] చేసిన సంగీత[illegible] సంఘటన తెలియజేస్తూ[illegible]

ఏది ఎట్లాపోయినా కళాకారుల బాధ్యతలు ప్రస్ఫుటంగా కన్పిస్తున్నవి. నానాటికి పెరిగిపోతున్నవి. వ్యవస్థ మారితేగాని అభ్యుదయం కన్పించదు-దేశంలో ఆకలి, ఆక్రందన, మత వైషమ్యం, రాజకీయ వైషమ్యాలు నశించాలి-వాటిని నిర్మూలించేదే కళ-అదే కళాకారుల ధ్యేయం - యీనాడు తీస్కోవలసిన యితివృత్తాలుకూడా అవే-ఆ యితివృత్తాలకు సరైన 'నాట్యశిల్పం' జోడిస్తే కళారూపకాలన్నీ ప్రజామోదాలై తీరుతై-పరమార్థం పొందుతై.

"ఆకలందున అణగి మణిగి
కవిత కోయిల పలుకవలెనోయ్
పలుకులను విని..........
................................"

## గులోబకావలి

ఎస్. ఏ. టి. వారు నిర్మిస్తున్న గులోబకావలి జానపద చిత్రం దాదాపు పూర్తి అయినట్టే. ఇందులో రామారావు జమునా నాయక-నాయికి పాత్రలు ధరించారు. మరికొందరు తెలుగు తెర ప్రముఖ తారలుకూడా నటించిన యీ చిత్రం త్వరలోనే విడుదలవుతుంది.

## అన్నపూర్ణా అవుట్ డోర్

అన్నపూర్ణావారు నిర్మిస్తున్న సాంఘిక చిత్రం దాదాపు పూర్తికావస్తున్నది. యీచిత్రంలో అవసరమైన అవుట్ డోర్ షూటింగుకగాను నిర్మాతా బృందమూ యిటీవల హైద్రాబాద్‌కు వెళ్ళి వచ్చారు. అవుట్‌డోర్‌లో నాగేశ్వరరావుకు కూడా పనివున్నందున ఆయనా హైద్రాబాద్ వెళ్ళారు. అక్కడ ఆయనకు ఘనమైన సన్మానాలుకూడా జరిగినట్లు వార్తలు. అన్నపూర్ణావారి యీ చిత్రంలో రాజసులోచన, జి. వరలక్ష్మి వగైరా ముఖ్య పాత్రధారులు.

## గుండమ్మ కథ

విజయావారి గుండమ్మకథ షూటింగ్ ఒకచోట సాగుతోంది. గుండమ్మగా సూర్యకాంతం పేరు పరిశ్రమలో మోతగా వినిపిస్తోంది. ప్రస్తుతం జరుగుతున్న పని వేగం చూస్తే చిత్రం త్వరలోనే బయటకు వస్తుందనిపిస్తోంది. ఇందులో శ్రీరామారావు - నాగేశ్వరరావు కూడా నటిస్తున్నారట. నాయకి జమున అని కొత్తగా చెప్పుకున్నారు. ఈ చిత్రానికి శ్రీ క. కామేశ్వరరావు దర్శకత్వం వహిస్తున్నారు. భారీ ఎత్తున సెట్‌ని నిర్మింపబడుతున్నాయి.

## శ్రీ విఠలాచార్య

విఠల్ ప్రొడక్షన్స్ అధినేత - నిర్మాత - దర్శకుడు శ్రీ విఠలాచార్య బయటి చిత్రాలకు కూడా దర్శకత్వం వహించడానికి ఆమోదించి ప్రస్తుతం రాజశ్రీవారి ఖైదీ నెం. 911 కు పని చేస్తున్నారు. మోడరన్ థియేటర్స్ (సేలం) వారికి ఒక చిత్రానికి, విజయావారికి ఒక చిత్రానికి కూడా ఆయన దర్శకత్వం వహించడానికి ఒప్పుకున్నట్టు వార్తలు. విఠలాచార్య తన స్వంత చిత్రాన్ని డిసెంబరులో ప్రారంభిస్తారు.

## సామాజిక జానపదం

మహేశ్వరీ ప్రొడక్షన్స్ అధినేత శ్రీ ఎస్. భావనారాయణ మొన్నటి వరకూ రతి మన్మథ గాథను నిర్మిద్దామనుకుని ఒకటి రెండుపాటలు కూడా రికార్డు చేశారు. కాని ఎందుకునో ప్రస్తుతం ఆకస్మాత్తు మానుకుని ఒక రసవత్తర సామాజిక జానపద వీరగాథను తెరకెక్కించడానికి నిశ్చయించారు. శ్రీ ఆమంచర్ల శేషగిరిరావు దర్శకత్వం వహించగల యీ చిత్రంలో కృష్ణకుమారి కన్నాంబ దేవిక వగైరా నటించగలరట. యీ నెలాఖరులోగానే చిత్రం సెట్సుమీదకు వెడుతుంది. కథానాయకుని పాత్ర ఎవరు ధరించేది యింకా నిర్ణయం కాలేదు.

# నిప్పురవ్వలు - నీలి మెరుగులు

(2వ పేజీ తరువాయి)

వచ్చింది. ఆ చిత్రంతో నాగభూషణం తెలుగు తెరమీద పెద్దవెలుగు వెలుగుతాడని ప్రజానీకం ఆశించింది. కాని అలా జరగలేదు. ఎంతపేరు వచ్చినా నాగభూషణాన్ని పిల్చి నిర్మాతలు వేషాలిచ్చి ప్రోత్సహించలేదు. అదే సినిమా పరిశ్రమలోని విచిత్రం. యీ సినిమా ఫీల్డులో నటుడుగా నిలబడడానికి అర్హతకంటె కావలసిన ముఖ్యమైంది మరేదో వుందని నాగభూషణం స్థితి తెలియజేసింది. అప్పట్లో అయినా నాగభూషణం నిరుత్సాహ పడలేదు. యీ పరిశ్రమలో ఏవరూ చేయూత నివ్వకపోయినా నా ధృడసంకల్పమే నన్ను నిలబెడుతుంది అనుకుని ప్రతిజ్ఞ చేసుకున్నాడు. పట్టుదలగా - ఎన్నో కష్టాలు పడి నాటకమండలిని స్థాపించుకున్నాడు. మొదట్లో కేవలం బ్రతుకు తెరువుకోసమే అనుకుని వుండవచ్చు. కాని అతను ఒక్కొక్క కేంద్రంలో రోజులతరబడి ప్రదర్శించి విజయాన్ని సాధించిన రక్తకన్నీరు నాటకం ఆయన్ను ఆకాశానికి ఎత్తింది. ప్రజలు ఆ నాటకాన్ని సర్వత్రా రోజులతరబడి సినిమా చూసినట్టుగా విరగబడి చూశారు. దాదాపు రెండుదశాబ్దాల తర్వాత తెలుగుదేశంలో ఒక నాటకమండలి నెలకొల్పబడి ఒకేఒక నాటకంతో తిరిగి జైత్రయాత్ర చేసింది. అంతే కాదు, రక్తకన్నీరు నాటకంతో నాగభూషణం ఆంధ్రదేశాన్ని ఒక వూపు వూపాడు. నటుడుగా బ్రహ్మాండమైన పేరు తెచ్చుకుని తమిళనటుడు యం. ఆర్. రాధాను మరపించాడు. సినిమాల్లో నిర్మాతల దృష్టికి ఆనని నాగభూషణం నాటకాలతో ప్రజల్ని ఆకట్టుకుని తన ప్రజ్ఞను పరిశ్రమకు చూపించాడు.

తమిళ స్టేజి సినీరంగాల్లో మహోజ్వలంగా భాసిస్తున్న యం. ఆర్. రాధా లాంటి నటుడొక్కడు మనకూ [illegible] డని నిరూపించుకున్నాడు. ఆంధ్రా [illegible] ఆయన జైత్ర యాత్రకు గౌరవపుర [illegible] రంగా మద్రాసులో కూడా ఆయ [illegible] నీరాజనాలు ప్రారంభమయ్యాయి. [illegible] చిత్రాన్ని నిర్మించిన శ్రీ బి. [illegible] నాయుడు నాగభూషణంలోని [illegible] దలను సమర్థతను ఎంతో మెచ్చుక [illegible] కొంత ప్రోత్సాహమిచ్చారు. తిరిగి నాగభూషణం ప[illegible] ఆ రాజు రాసిన బికారి రాముడు న[illegible]గనుక్కొని మొదలు పెట్టి పలుచోట్ల [illegible]ంచి మంచి

మంది తమిళ నిర్మాతలు తమిళంలో కూడా నటించమని అడగడానికి వచ్చి ఒప్పించలేక తిరిగిపోవలసి వస్తోంది. సాధారణంగా మనతారలందరూ తమిళ చిత్రాలు లభిస్తే తెలుగువాటికంటే ఎక్కువ విలువ యిచ్చి ముందుకు దూకుతారు. అక్కడ డబ్బుకూడా అలాగే- తెలుగు చిత్రానికి రెట్టింపు వస్తుంది. అయినా కృష్ణకుమారికి తమిళచిత్రాల్లో ఎందుకు చెయ్యాలని అనిపించదో మనం వూహించలేం. అలాగే హిందీఫీల్డునుంచి కూడా మహామహులు ఆమెను ఆహ్వానించి విఫలులయ్యారు. చివరికి కొంతమంది హిందీ నిర్మాతలతరఫున శ్రీ మంగరాజుగారు కూడా ఆమెతో రాయబారాలు జరిపి ఆమెను కదిలించలేకపోయారు. 'హిందీలో ఎందుకు చెయ్యరు' అని ఎవరేనా ఆమెను ప్రశ్నిస్తే 'ఏమో. నాకిష్టంలేదు - ఆ బొంబాయి వాతావరణం నాకు పడదు' అంటుంది. ఆమెదొక విచిత్రమైన సైకాలజీ. తెలుగు తెరమీద ఆమె యీనాడు యింత ఉచ్ఛస్థితికి వచ్చిందంటే కేవలం ఆమెలోని పట్టుదలా - ఆసక్తి - దీక్ష తప్పితే మరెవ్వరూ కారణంకారు. ఎవరూ ఆమెను ప్రోత్సహించాలని ప్రోత్సహించలేదు. పైగా మొన్న మొన్నటివరకూ ఆమెను కిందకు లాగెయ్యడానికే చాలామంది కృషిచేశారు. అపప్రచారాలు చేశారు. ఇన్నిటికీ ఆమె తట్టుకుని నాకు కావలసింది తెలుగు పరిశ్రమే అనుకుని దీక్షతో యీనాటికి విజయాన్ని సాధించి మన 'ఎ' క్లాసు తారల్లో ఒకతెగా జయభేరి మ్రోగించింది.

తనకు మొదటినుంచీ ఎక్కడైతే ప్రోత్సాహంలేదో అక్కడే విజయాన్ని సాధించడం కోసం పట్టుదలతో సంవత్సరాలను దొర్లించుకువచ్చిన యీ తార తనను కోరుతున్న తమిళ హిందీ పరిశ్రమలను ఖాతరుచెయ్యక పోవడంలోనే ఆమె ధృఢమైన సైకాలజీ ద్యోతకమవుతుంది. ఏమైనా కృష్ణకుమారి [illegible] తారగాను-అభి [illegible]-సావిత్రి [illegible] హిందీ [illegible] తనకూ [illegible] తేవాలని [illegible]స్తాను. [illegible] నుంగంబాకంలో [illegible] గడస్థలం కొనుక్కొని యిల్లు కట్టుకోవడం ప్రారంభించింది. ఇప్పుడది పూర్తి కావచ్చింది. మొన్న నుంగంబాకం ప్రాంతంనుంచి వస్తున్న నాకు

(3వ పేజీ తరువాయి)

అందరూ అనుకుంటుండగా అసలు స్వభావము బయటపడే సమయమొచ్చింది. అది 1958 వ సంవత్సరము రాజమండ్రి ఫిలిమ్ బాలెట్ ఫలితాలు ప్రకటించిన సమయం. ఆయన ఆ సంవత్సరము ఏ చిత్రంలోనూ ఉత్తముడుగా రాదగ్గ నటన ప్రదర్శించలేదు. ఒక వేళ ఏదో ఒక చిత్రమున్నా రామారావు అన్ని చిత్రాల్లో అద్భుతమైన నటన ఒలికించి ప్రజాభిమానానికి పాత్రుడయ్యాడు. కాని వారు నాగేశ్వరరావుని ఉత్తమ నటుడుగా ప్రకటించారు. ప్రజలు పత్రికలు విమర్శించారు కాని పాపము దీనిలో నాగేశ్వరరావు దోషము ఏమాత్రము లేదు. వారు ఆయన సహాయము పొందినందున అంతా అలా అనుకున్నారు. అది తెలిసినప్పుడు పత్రికలు ఆయన మనస్సును అనవసరంగా నొప్పించినందుకు క్షమాపణ తెలియజేశాయి. కాగడా కూడా తన తప్పును దిద్దుకొంది. అప్పుడు అక్కినేని శర్మ అన్నయ్యను అభినందించాడు. (ఈ విషయము వారి పత్రికాముఖముగానే తెలిసిందనుకోండి) తర్వాత కొద్ది రోజులకు కొందరు పత్రికాధిపతులు జరిపిన ఎన్నికలో కూడ విజయము నైతికముగా సాధించాడు. అప్పుడే అన్నయ్య నిజము గ్రహించి క్షమాపణ కోరాడు, కాని కొద్ది రోజులకే కొందరు జర్నలిస్టులను మాత్రము యింటికి విందుకు పిల్చి పూర్తి అసంబద్ధముగ నైతికబలము లేనివాని మాదిరి తాను తలచుకొంటే తడి గుడ్డలతో గొంతులు కోయగలనని తన పేరే నాగేశ్వరరావని, తన పేరులో నేతన ప్రతిభుందనీ చెప్తూ అది విందుకురానివారికిమాత్రమే అని చెప్పాడు. ఆ విందుకు అన్నయ్య హాజరు కాలేదని అందరకు తెలిసిందే. అప్పటినుండి ఏ వేదిక పైకి ఎక్కినా అసందర్భముగా ప్రసంగాలివ్వడం వాడుక చేసికొన్నాడు. ఉదాహరణకు ఆయన యీ విధముగా చెప్తుంటాడు. "పత్రికా రచన దాదాపు మృగ్యమైన యీ రోజుల్లో" ఈ విధముగా లెక్చర్లు దంచటం వాడుక చేసుకొన్నాడు. కేవలము ఆయన మంచిని మాత్రము వ్రాసి చెడును వదలివేయాలని ఆయన ఉద్దేశము కాబోలు కాని అన్నయ్యలాగ ఆత్మ సంస్కారము గలవారెవ్వరూ ఎప్పుడూ యదార్థమునే వ్రాస్తారు. ఆ విశ్వాసం అందరికీ ఉంది. తర్వాత యీయన నిష్కారణముగా జమునపై వైరము ప్రకటించాడు.

---

మూడింటిలోనూ నాయకిగా నటిస్తోంది.

జానకిని గురించి రాయడం ఒక సినీ తారను గురించి రాయడం కాదు. జానకితో మాట్లాడడం ఒక జర్నలిస్టుగా కాదు జానకి తాను మాట్లాడదల్చిన వాళ్ళలోనూ ఆ విశేషం కోరుకుంటుంది. జానకితో మాట్లాడే వాళ్లూ అలా అలవాటు పడతారు. ఆ పెదవుల నుంచి అమృతం ఒలికితే ఆ చూపులు మాతృత్వాన్ని చూపిస్తాయి. ఆ హొయలూ-హంగులూ నిరాడంబర శృంగారాల్ని కులికిస్తాయి. ఒక్కమాటలో చెప్పాలంటే జానకి పరిచయంలో ఎన్నో అనుభూతులూ ఎన్నో ఆకర్షణలూ కలుగుతాయి. అందుకే కొందర్ని ఆమె సరిగా అర్థం చేసుకున్నా - చేసుకోలేకపోయినా వాళ్ళు మాత్రం ఆమె పరిచయాన్ని ఒదులుకోలేరు. జానకి నటించిన యిటీవలి తమిళ చిత్రం 'కుముదం' దక్షిణాదిని శతదినోత్సవాలు జరుపుకోగా ఆమె అనితరంగా నటించిన భాగ్యలక్ష్మి దీపావళికి విడుదలౌతోంది.



## కృష్ణకుమారి—నాగేశ్వరరావు రసవత్తరంగా రాణించగా ఆత్రేయ పాడుచేసిన శరత్ గాధ

## కవితా చిత్రవారి "వాగ్దానం"

శరత్ బాబు ఉత్తమ రచనలలో ఒకటైన 'దత్త' యీ చిత్రానికి మాతృక. యీ చిత్రానికి కథకుడూ రచయితా దర్శకుడూ శ్రీ ఆచార్య ఆత్రేయ.

శరత్ బాబు నవలలమీద విశేషమైన గౌరవాభిమానాలు గలిగి యీ చిత్రం చూడడానికి వెళ్లేవారుమాత్రం చూసిన తర్వాత చాలా నిరుత్సాహంగా తిరిగి వస్తారనక తప్పదు.

శరత్ బాబు 'దత్త' లోని కథమాత్రమే యించుమించుగా యీ చిత్రంలో మనకు కనిపిస్తుందిగాని ఆ ఉదాత్తమైన పాత్రలు మాత్రం కనిపించవు. చిత్రం మొత్తానికి గుమ్మడి చలం నటించిన పాత్రలు మాత్రమే దరిదాపుగా శరత్ బాబు పాత్రల ఒరవడిలో నడిచాయి తప్ప తక్కినవన్నీ ఆత్రేయ గారి ఒరవడిలో నడిచాయి.

ఆత్రేయను సమర్థతగల నిర్మాతలూ తన భావాలతో ఎంత రసాభాసు చేసి ఒదిలిపెడతాడో చూడాలంటే యీ చిత్రం చూస్తే తెలుస్తుంది. దత్త నవలలోని అత్యంత ఉదాత్తమూ సంస్కారపూరితమూ అయిన నాయకీ నాయకుల పాత్రలను చిత్రంలో ఆత్రేయ ఏ రూపుకు తెచ్చాడో చూస్తే ఆత్రేయ అసలు శరత్ ను అర్థం చేసుకున్నాడా- చేసుకోగలస్థాయిఅయినా ఆయనకుందా అనిపిస్తుంది.

దత్తలోని జమీందారిణి (కథానాయకి) అత్యున్నత స్వాభావం కలది. విపరీత సంస్కారం-అంతకు మించిన స్వాభిమానం కలది. కథానాయకుడి పట్ల ఆమెకు ఎప్పుడూ సానుభూతైతే వుందిగాని చివరి వరకూ దాన్ని ప్రేమగా రూపొందించుకోదు. ప్రణయం అంకురించిన తర్వాత కూడా ఉన్నత స్థాయిలోనే ఆపాత్ర నడుస్తుందిగాని ఎక్కడా అల్పస్థాయి కన

స్వభావం సంస్కారం గలదో అంత నీచాభిరుచిగల పట్నవాసపు పడుపుకత్తెలా వస్త్రధారణ చేస్తుంది! ఆ వస్త్రధారణలోంచి సర్వావయవాల్ని తరచుగా లీలగా ప్రదర్శిస్తూంటుంది- కథానాయకుడి కోసం బయలుదేరి అతనెవరో ఎలా వుంటాడో తెలియక పోగా త్రోవలో తారసపడ్డ మరొక యువకుడితో నర్మగర్భితంగాశృంగారంలోకి దిగుతుంది. అదృష్టం బాగుండి ఆమెకు తెలియని కథానాయకుడు యితడే అని ప్రేక్షకులకు తెలుసు గనక సరిపోయింది! కాని ఆమె కేమి తెలుసు అని దర్శకుడు ఆలోచించుకోలేకపోయాడు. ఇదే స్థాయిలో కథానాయకుడి పాత్రకూడా నడిచింది. ఇతడు నాయకితో తొలినుంచి నర్మగర్భిత శృంగారాలే మొదలు పెడతాడు. అంతలోనే కథకోసం స్వాభిమానం తెచ్చుకుని వెళ్ళిపోతూంటాడు. మాటిమాటికీ నాయకుడు తాను కానని చెబుతూవుంటాడు. కాని ఆమెను రెచ్చగొడుతూనే వుంటాడు. అతడెవరో పూర్తివివరాలు తెలిసేదాకా నాయకి ఆగదు. ప్రేమించేస్తూనే వుంటుంది. నాయకి తన ప్రేమను అర్పించవలసిన నాయకుడు వేరే వున్నాడు అనుకుంటూనే యితనితో సరాగాలకు దిగుతూ వుంటుంది. చివరికి యితను మైక్రోస్కోప్ అమ్మకానికి తెచ్చినప్పుడు ప్రేమకథ ముదురుతుంది. ఆ సన్నివేశంలో నాయకీనాయకుల మధ్య నడచిన అశ్లీల - బూతు ప్రసంగాలు వింటే జుగుప్స కలుగుతుంది నవలచదివినవారికి. శరత్ బాబు పవిత్రమైన కథనూ పాత్రలనూ యిలా వినియోగపరిచాడు ఆత్రేయ యీ చిత్రంలో. ఏ సన్నివేశానికా సన్నివేశమే కథను అనవసరంగా ముందుకు లాక్కుపోయి అయ్యో అప్పుడే వచ్చేశామే యిక్కడిదాకా కొంచెం లేటు కావాలి అన్నట్టు మళ్ళా వెనక్కు నడుస్తూ వుంటుంది, ఆత్రేయ శృంగార సన్నివేశాలలో లిమిట్ లేకుండా కథనూ సన్నివేశాలనూ పాత్రలనూ భాషనూ ఆవేశంలో ముందుకు నడిపించేసి 'అయ్యో! ఇంత తొందరపడి పోయానేమిటి' అన్నట్టుగా అక్కడికి కథను ఆపి - చూపించినవే తిరిగి చూపిస్తూ చెప్పిందే చెప్పిస్తూ-లేకపోతే ఏ హాస్య సన్నివేశమో మధ్యలో యిమిడ్చి పెంచుతూపోయారు తప్ప మరొకటి కనిపించదు. ప్రణయంలోనూ శృంగారంలోనూ ఆత్రేయ తొందరపాటు ఎటువంటిదో - భాష ఎటువంటిదో - భావాలు ఎటువంటివో చూడా

కుని తన ప్రజ్ఞను పరిశ్రమకు చూపించాడు.

తమిళ స్టేజి సినీరంగాల్లో మహోజ్వలంగా భాసిస్తున్న యం. ఆర్. రాధా లాంటి నటుడొక్కడు మనకూ [illegible]డని నిరూపించుకున్నాడు. ఆంధ్ర[illegible] ఆయన జైత్ర యాత్రకు గౌరవపుర[illegible]రంగా మద్రాసులో కూడా ఆయ[illegible] నీరాజనాలు ప్రారంభమయాయి. [illegible] చిత్రాన్ని నిర్మించిన శ్రీ బి. [illegible] నాయుడు నాగభూషణంలోని [illegible]దలను సమర్థతను ఎంతో మెచ్చుకొ[illegible] కొంత ప్రోత్సాహమిచ్చారు. తిరిగి నాగభూషణం [illegible] రాసిన బికారి రాముడు నగనుక్ను మొదలుపెట్టి పలుచోట్ల [illegible]ంచి మంచి మన్నన లందుకున్నాడు అసమానమైన నటుడు అనే పేరు [illegible]సుకున్నాడు. శ్రీ బి. ఆర్. నాయుడు ఆ బికారి రాముడు నాటకాంశాన్నే చక్కని సినిమా కథగా మార్చుకుని చిత్ర నిర్మాణానికి పూనుకుని నాగభూషణానికి ముఖ్య పాత్రను యిచ్చి ప్రోత్సహించారు. బికారిరాముడు చిత్రం పూర్తి అయి విడుదల కాబోతుంది. ఆ చిత్రంలో నాగభూషణం పనితనాన్ని ప్రతిభనూ చూసిన యితర నిర్మాతలు వుండబట్టలేక-వారిలో ఏదో చైతన్యం కలిగినట్టుగా ముందడుగు వేశారు. పలువురు నిర్మాతలు ఆయన్ను తమ చిత్రాలలో ప్రముఖ పాత్రలకు బుక్ చేశారు. నాగభూషణం ఆయా చిత్రాలలో తన ప్రతిభను ప్రదర్శిస్తూ తెలుగు తెర రాధా అనిపించుకుంటున్నాడిప్పుడు మద్రాసులో. అంటే ఏది నిజంలో ఆయన శక్తిని చూసికూడా ప్రోత్సహించని యీ పరిశ్రమను దానంతట అదే తనకోసం ముందుకు వచ్చేలా చేసుకున్న ప్రజ్ఞాన్వితుడు ఆయన. పరిశ్రమ మీద కత్తుకట్టి-పట్టుదలతో విజయాన్ని సాధించుకున్నాడు. నాగభూషణం నట జీవితం ఔత్సాహికులకొక ఆదర్శం. కాగా తెలుగు తెరమీద నటనలో సరికొత్త పోకడలు చూపగల ఒక మంచి నటుణ్ణి మనం త్వరలో చూడబోతున్నాం అనవచ్చును.

## అదృష్టశాలి

కృష్ణకుమారి ప్రభ యిప్పుడు జ్వాజ్వల్యంగా వుంది. ఆమెకున్నన్ని చిత్రాలు తెలుగులో బహుశా ఏ తారకూ లేవేమో. కన్నడ పరిశ్రమకూడా ఆమెవెనక బడింది. కాని తమిళ చిత్రాల్లో నటించడానికిమాత్రం ఎందుకో ఆమె మొదటి మంచీ వ్యతిరేకతనే ప్రదర్శిస్తూవస్తోంది. ఇటీవల తెలుగు, కన్నడ చిత్రాల్లో ఆమె సాధించే విజయాల్ని చూసి ఎంతో త్సరాలను దొర్లించుకువచ్చిన యీ తార తనను కోరుతున్న తమిళ హిందీ పరిశ్రమలను ఖాతరుచెయ్యక పోవడంలోనే ఆమె దృఢమైన సైకాలజీ ద్యోతకమవుతుంది. ఏమైనా కృష్ణకుమారి [illegible]దాల తారగాను-అభి[illegible]టే-సావిత్రి [illegible] హిందీ [illegible] తనకూ [illegible] తేవాలని [illegible]స్తాను.

[illegible]నుంగంబాకంలో లోగడ స్థలం కొనుక్కొని యిల్లు కట్టుకోవడం ప్రారంభించింది. ఇప్పుడది పూర్తి కావచ్చింది. మొన్న నుంగంబాకం ప్రాంతంనుంచి వస్తున్న నాకు కట్టడంలో వున్న ఒక బంగళా కనుపించి ఆశ్చర్యపరిచింది. ఆ బంగాళా ప్లాను - దాని మోడల్ నన్ను ఎంతో మురిపించింది. మద్రాసులో ఆమాదిరి ఆధునికమైన - ప్రాచీన చారిత్రాత్మకమైన తీరులలో కట్టిన బంగళా ఎక్కడా నాకు కనబడలేదు. చూస్తే ఒక దేశపు క్వీన్స్ పేలస్‌లా కనుపించింది. తర్వాత అదే కృష్ణకుమారి కట్టిస్తున్న బంగళా అని తెలుసుకున్నాను! గత రెండున్నర సంవత్సరాలుగా నాకు కృష్ణకుమారితో ముఖ్యమైన పరిచయం లేనందున ఆమె కట్టిస్తున్న బంగళాను గాని - ఆ స్థలాన్ని గాని ఎప్పుడూ చూడలేదు. చూసిన తర్వాత ఆశ్చర్యపోయాను. ఇప్పటికి రెండులక్షలైందిట ఖర్చు! మరో అరో ఒకటో అవుతుందట. రెండుమూడు నెల్లలో గృహప్రవేశం జరుపుకుంటుందట. కృష్ణకుమారి తన జీవితంలానే తన బంగళాను కూడా ప్రత్యేకదృష్టితో - ప్రత్యేక పద్ధతుల్లో కట్టించుకుంది. 'నేను తెలుగు సినిమాల్లో నటించి సంపాదించుకున్న ప్రతిఅణాతోనూ మాత్రమే యీ బంగళా కట్టించుకున్నాను. అంతకంటె నేను గర్వించవలసిన సంతృప్తి నాకేం కావాలి?' అందిట మొన్న ఒక విలేఖరితో ముచ్చటగా! ఆమాటవింటే ఎంతో ముచ్చటేసింది నాకు.

## హీరోయిన్

రాజసులోచన ఎట్టకేలకు ప్రముఖ నిర్మాతల చిత్రాలలో కొన్నిటిలో కథానాయకి పాత్రలకు ఎన్నుకోబడి నటిస్తోంది. ఇక నేను వేంప్ వేషాలు వెయ్యను. హీరోయిన్ ఆఫర్స్ వస్తేనే చేస్తాను అని ఆమె కొన్నాళ్ళనుంచి భీష్మించుకుని కూర్చున్న ధ్యేయాన్ని చివరికి సాధించుకుంది. ఇప్పుడు అన్నపూర్ణావారి చిత్రంలోనూ, సుందర్లాల్ నిర్మిస్తున్న ఖైదీ నెం. 911 లోనూ టైగర్ రాముడులోనూ మరి రెండు

వేదిక పైకి ఎక్కినా అసందర్భముగా ప్రసంగాలివ్వడం వాడుక చేసికొన్నాడు. ఉదాహరణకు ఆయన యీ విధముగా చెప్తుంటాడు. "పత్రికా రచన దాదాపు మృగ్యమైన యీ రోజుల్లో" ఈ విధముగా లెక్చర్లు దంచటం వాడుక చేసుకొన్నాడు. కేవలము ఆయన మంచిని మాత్రము వ్రాసి చెడును వదలి వేయాలని ఆయన ఉద్దేశము కాబోలు కాని అన్నయ్యలాగ ఆత్మ సంస్కారము గలవారెవ్వరూ ఎప్పుడూ యదార్థమునే వ్రాస్తారు. ఆ విశ్వాసం అందరికీ ఉంది. తర్వాత యీయన నిష్కారణముగా జమునపై వైరము ప్రకటించాడు.

---

మూడింటిలోనూ నాయికిగా నటిస్తోంది. అయితే ఆమె దుష్ట భూమికల్లోనే కాక ఉదాత్తమైన కథానాయకిగా నటించిన చిత్రాలూ కొన్ని లోగడ తెలుగులో ఉన్నాయి. తమిళంలోనూ ఉన్నాయి. సొంతవూరు, పెంకిపెళ్ళాం, రాజమకుటం వగైరా తెలుగు చిత్రాలలో ఆమె కథానాయకిగా నటించింది. ఆ చిత్రాలలో నటనలోగాని హావభావ ప్రకటనల్లోగాని ఆమె లోటు ఏ మాత్రమూ లేకపోయినా ఆ చిత్రాలు మాత్రం బాగా విజయవంతం కానందున మొన్నటివరకూ నిర్మాతలు ఆమెపట్ల పొరబాటు పడుతూనే వచ్చారు. ఒక చిత్రం విజయం సాధించడానికి ఎన్ని కారణాలుంటాయో అపజయానికికూడా అన్ని కారణాలూ వుంటాయి. ఆ కారణాలు అలా వుండగా రాజసులోచన వేంప్‌గా రాణించినట్టుగా నాయికిగా రాణించలేదు అనేవారు అప్పట్లో. ఆ చిత్రాల్లో ఆమె నటన బాగుండలేదని ఎవరూ అనలేక పోతూనే ఆమెకు దూరంగా వెళ్ళిపోయారు అందరూ. రాజసులోచనలో మన తారలందరికంటె మిన్న అయిన పెర్సనాలిటీ ఒకటి వుంది. మంచి పుష్టికరమయిన రూపానికి తోడు ఏదో జిగీ బిగీ ఆమెలో కులుకుతూ శృంగారాల జీవాన్ని చూపిస్తాయి. రూపం ప్రధానంగా తార అయిన వారిలో ఆమెది ప్రధాన స్థానం అనవచ్చును. ఆమె నటించిన చిత్రానికి ఒక విధమైన విలువ ఉంటుంది. ఆమెకోసం వచ్చే లక్షలాది ప్రేక్షకులు వున్నారు. ఆమె కథానాయకిగా రాణించలేదని వారెప్పుడూ అనుకోలేదు. పరిశ్రమలో కొందరు అప్పట్లో అనుకున్నా తిరిగి అర్థం చేసుకున్నారు. ఈ చిత్రాలలో రాజసులోచన తన రూప వైభవానికి దీటైన స్థాయిని నటనలో కూడా ప్రదర్శించడానికి కృషి చేసి విజయాన్ని సాధించాలని కోరతారు ఆమె అభిమానులు.

ఆత్రేయ.

శరత్‌బాబు నవలలమీద విశేషమైన గౌరవాభిమానాలు గలిగి యీ చిత్రం చూడడానికి వెళ్లేవారుమాత్రం చూసిన తర్వాత చాలా నిరుత్సాహంగా తిరిగి వస్తారనక తప్పదు.

శరత్‌బాబు 'దత్త' లోని కథ మాత్రమే యించుమించుగా యీ చిత్రంలో మనకు కనిపిస్తుందిగాని ఆ ఉదాత్తమైన పాత్రలు మాత్రం కనిపించవు. చిత్రం మొత్తానికి గుమ్మడి చలం నటించిన పాత్రలు మాత్రమే దరిదాపుగా శరత్ బాబు పాత్రల ఒరవడిలో నడిచాయి తప్ప తక్కినవన్నీ ఆత్రేయ గారి ఒరవడిలో నడిచాయి.

ఆత్రేయను సమర్థతగల నిర్మాతలూ దర్శకులూ పిలిచి కథను-సన్నివేశాలనూ పాత్రలనూ వివరించి 'యిలా రాయండి' అని రాయించుకుంటే అమోఘంగా రాస్తాడేగాని సర్వస్వతంత్రాలూ యిచ్చేస్తే కథను పాత్రలనూ

---

వెలుగు నీడలు విడుదలయిన కొత్తలో అంత బాగా నడువనందుకు అంతకు పూర్వము అనేక చిత్రాలలో నటించి రాణించిన సావిత్రి లావే కారణమన్నాడు. మరి యీయన నటించిన చిత్రాలలో శతదినోత్సవాలు జరుపుకొన్న వాటిలో సగము చిత్రాలలో సావిత్రే హీరోయిన్ కావడము గమనార్హము.

తర్వాత యీయన నటన కాళిదాసులో సరిగా లేదని యదార్థమును వ్రాసినందుకు మదరాసులోని పత్రికలకు ప్రీవ్యూలు చూపనీయలేదు. అడ్వర్టయిజ్‌మెంట్లు కూడ ఈనీయలేదు. ఈవిధముగా అనేక రకములుగా ప్రవర్తించి ప్రజల్లోను, పత్రికా సంపాదకులవద్దను, పరిశ్రమలోను తనపై కల సద్భావమును పోగొట్టుకున్నారు. ఈనాడు ఎవ్వరు చూచినా ఆయనను అభినందించినప్పటికి అది కేవలము ఆయన నటననుగూర్చిమాత్రమే అభినందిస్తారు. ఆత్మీయముగా ఆయన వ్యక్తిత్వమును గౌరవించే అభిమానులను స్వీయాపరాధముచే దూరముచేసికొంటున్నాడు. కాని యిటీవల తన తప్పును ప్రజలు, పత్రికలు అభిమానముతో తెల్పినపుడు గుర్తించినట్లున్నాడు. అందువల్లనే జమునతో రాజీపడినాడు. యికనైనా సహృదయముతో శాంతముగా యోచించి తన నటనా ప్రతిభను దిన దిన ప్రవర్ధమానముగా వృద్ధిచేసికొని తన పూర్వపు ఔన్నత్యాన్ని నిలుపుకోగలడని ఆశిస్తూ ఆయన అభిమానునిగా కోరుతున్నాను. ఎంతటి అభిమానముంటే ఈవిధముగా వ్రాస్తానో గుర్తించితే మా శ్రమ వృధా కానేరదు.

పూరితమూ అయిన నాయకీ నాయకుల పాత్రలను చిత్రంలో ఆత్రేయ ఏ రూపుకు తెచ్చాడో చూస్తే ఆత్రేయ అసలు శరత్‌ను అర్థం చేసుకున్నాడా- చేసుకోగలస్థాయిఅయినా ఆయనకుందా అనిపిస్తుంది.

దత్తలోని జమీందారిణి (కథానాయకి) అత్యున్నత స్వాభావం కలది. విపరీత సంస్కారం-అంతకు మించిన స్వాభిమానం కలది. కథానాయకుడి పట్ల ఆమెకు ఎప్పుడూ సానుభూతైతే వుందిగాని చివరి వరకూ దాన్ని ప్రేమగా రూపొందించుకోదు. ప్రణయం అంకురించిన తర్వాత కూడా ఉన్నత స్థాయిలోనే ఆపాత్ర నడుస్తుందిగాని ఎక్కడా అల్పస్థాయి కనబడదు.


అలాగే నాయకుడి పాత్ర కూడా. చివరివరకూ జమీందారిణి పట్ల తన బాధ్యతల్ని గురించే ఆలోచిస్తాడుగాని ఎక్కడా ప్రేమించడానికి కూడా ఆ పాత్ర ఆలోచించదు. ఆ తలంపే కలగదు. కథాంతాన కొన్ని పరిస్థితులలో కలిగిన సానుభూతి - గౌరవం ఆధారంగా ఆమెపట్ల ప్రణయాన్ని ప్రదర్శిస్తాడు. ఆమె సంస్కారానికీ - ఔన్నత్యానికీ తాను మురిసిపోతాడు. అలాగే ఆమెకూడా. చివరికి ప్రణయం జయిస్తుంది. సంగ్రహంగా దత్త నవలలోని, ప్రధానపాత్రల ప్రధాన స్వభావం యిదే.

శరత్ బాబు సృష్టించిన యీ రెండు పాత్రలనూ తెరమీద కెక్కించడంలో బాక్సాఫీస్ వేల్యూస్ కోసం ఆత్రేయ నానా చెత్తా పెట్టి అభాసు చేశాడు. యిందులో కథానాయకి పాత్ర వేరు. దాన్ని చిత్రించిన తీరు వేరు. ఆ పాత్రకిచ్చిన మేకప్ - వస్త్రధారణ వేరు. ఆ పాత్ర నోటంట పలికించిన భాష వేరు. కథానాయకి పాత్ర ఎంతఉన్నత


అప్పుడు వచ్చేశామ యిక్కడదాకా కొంచెం లేటు కావాలి అన్నట్టు మళ్ళా వెనక్కు నడుస్తూ వుంటుంది. ఆత్రేయ శృంగార సన్నివేశాలలో లిమిట్ లేకుండా కథనూ సన్నివేశాలనూ పాత్రలనూ భాషనూ ఆవేశంలో ముందుకు నడిపించేసి 'అయ్యో! ఇంత తొందర పడి పోయామేమిటి' అన్నట్టుగా అక్కడికి కథను ఆపి - చూపించినవే తిరిగి చూపిస్తూ చెప్పిందే చెప్పిస్తూ-లేకపోతే ఏ హాస్య సన్నివేశమో మధ్యలో యిమిడ్చి పెంచుతూపోయారు తప్ప మరొకటి కనిపించదు. ప్రణయంలోనూ శృంగారంలోనూ ఆత్రేయ తొందరపాటు ఎటువంటిదో - భాష ఎటువంటిదో - భావాలు ఎటువంటివో చూడాలంటే యీ చిత్రం చూడవచ్చును. కాగా ఈ చిత్రంలోని కథానాయకుడి పాత్రలో మనకు శరత్ బాబు నాయకుడుకాక ఆచార్య ఆత్రేయ మాత్రమే కనిపిస్తాడు. కథానాయకి పాత్రలో బజారులో వ్యాపారం సాగించే కళంకిణి కనిపిస్తుందే తప్ప శరత్ పాత్ర గోచరించదు. శరత్ బాబు యిప్పటిదాకా బ్రతికి వుండి యీ చిత్రాన్ని చూసి వుంటే తక్షణం ఆత్మహత్య చేసుకుని అస్తమించి వుండేవాడు. లేదా ఆత్రేయమీద డామేజస్-డిఫర్ మేషన్-ఫైల్ చేసేవాడు కోర్టులో! ఇంతవరకూ తెలుగు తెరమీద శరత్ బాబు కథలకు తగు న్యాయం జరుగుతూనే వుంది. కానీ శరత్ బాబు ప్రతి పాత్రను నడివీధిలో ఖూనీచేసిన చిత్రం యీ వాగ్దానం.

కథానాయకి నాయకులుగా దర్శకుడి భావాలమేరకు - ట్రీట్‌మెంట్ మేరకు కృష్ణకుమారి-నాగేశ్వరరావులు యథావిధిగా యథాతథంగా నటించారు. ప్రత్యేకించి వీరికి చెందిన లోటేదీలేదు.

(తరువాయి 8వ పేజీలో)



విజయవాడలో యీమధ్య ప్రారంభించబడిన సిద్ధార్థకళాసమితి ఉత్సవంలో పాల్గొన్న పురప్రముఖులు కళాకారులూ అయిన శ్రీ సుంకర కనకారావు మోతే వెంకట సుబ్బారావు, ఎం. వి. సుబ్బారావుగార్లు.



ఇది పాకిస్థాన్ సరిహద్దులో మోహరింపబడ్డ కృష్ణమీనన్ సైనికదళం కాదు. అయితే కృష్ణమీనన్ గనక యిప్పటి మాస్తే తప్పకుండా యీ దళాన్నే అక్కడ వుపయోగిస్తారేమో మనం చెప్పలేం. హైదరాబాద్ మూవీస్‌వారు తెలుగులో తీసిన పెళ్ళికానిపిల్లలు చిత్రంలో యీ దళం దళం పూర్తిగా పెళ్ళికానిదే. అయితే తెలుగుదేశంలోని పెళ్ళికాని పిల్లలంతా యిలా పైటలోని ఒక భాగాన్ని బయటకుపారేసి 'ఛాలంజీ' చేస్తున్నట్టు చూస్తారాఅంటే అది మనమెక్కడా చూడలేదు, ఇంతకీ వీళ్ళంతా పెళ్ళికాని కన్యలా - లేక పెళ్ళైనపడతులా అంటే అది యీ రూపాల్ని చూసి ఎవరికివారు వూహించుకోవలసినదే.

## 'పదండి ముందుకు'పై ఓ ప్రచారం అట్టి విమర్శలకు జగ్గయ్య జవాబు

జాగృతీచిత్ర బేనర్ మీద నటుడు శ్రీ జగ్గయ్య నిర్మిస్తున్న 'పదండి ముందుకు' చిత్రం హైదరాబాద్ సారథీలో చకచకా ముందుకు సాగుతోంది. గత వారంలో జరిగిన షెడ్యూలుతో చిత్రం దాదాపు 10 రీళ్ళవరకూ పూర్తి అయిందనీ - చాలా బాగుందనీ - మొదట ఎవరూ అంత బాగుంటుందని ఆశించలేదనీ ఆ చిత్రంలో నటించిన తక్కిన ఆర్టిస్టులేగాక యితర్లుకూడా రష్షెస్ చూసి వచ్చి శతవిధాల మెచ్చుకుంటున్నారు.

ఈ ప్రశంశలు వినకముందు-అంటే జగ్గయ్య చిత్రం ప్రారంభించినప్పుడు పరిశ్రమలో కొందరు కొందరు కొన్ని కొన్ని రకాల భావించడం జరిగింది. మరి కొందరు పనిగట్టుకుని ఒక ప్రచారాన్నికూడా లేపడం జరిగింది అందుకే అప్పట్లో ఒకరోజున నేను శ్రీ జగ్గయ్యను అడిగేశాను. 'ఏమండీ! మీ పదండి ముందుకు' చిత్రం కేవలం కాంగ్రెస్ పార్టీ ప్రోపగాండాకోసం తీస్తున్నారటగా! నాకూ అలాగే అనిపిస్తోంది. మీరు కాంగ్రెస్ టిక్కట్టుమీద పార్లమెంటు సీటుకు పోటీచేస్తున్న సందర్భంలో అటు కాంగ్రెస్ వర్గాలనుండీ -యిటు ప్రభుత్వంనుండీ తగు సహకార సానుభూతుల్ని ఆశించి వారి మెప్పు

కాని మార్గాలు భిన్నం. ఒకరిది హింసా మార్గంలోనే స్వాతంత్ర్యం సిద్ధిస్తుందనీ మరొకరిది కేవలం అహింసతోనే సాధించాలని. యీ రెండు మార్గాలను నమ్మి బలి అయిన వ్యక్తుల్లోనూ మార్గాలలోను నేను దేన్నీ కించపరచడంలేదు. నా కథలో కథానాయకుడి తల్లి (జి. వరలక్ష్మి) అహింసావాది. స్వాతంత్ర్య పోరాటంలో ప్రథమ శ్రేణిలో నిలబడుతుంది. చివరికి మహాత్మునిలాగే బలి అవుతుంది. కథానాయకుడి పాత్ర (నేను) విప్లవాత్మకమైనది. హింసావాది. దానితోనే స్వతంత్ర్యాన్ని కాంక్షిస్తాడు. ఇందులో మాత్రంపవిత్ర దృక్పథమేకదా వున్నది అప్పటి జోసు, భగత్ సింగ్, చంద్రశేఖర్, అజాద్ వగైరాలందరూ యీ పాత్రలో మీకు కనిపించాలనే నా ఉద్దేశం. ఇది ఒక పార్టీపై పక్షపాతంతో అల్లిన కథ ఎలా అవుతుంది. అప్పటి చరిత్రను (1930) యథాతథంగా కళ్ళకు కట్టి చూపడమే నా ఉద్దేశంగాని మరొకటి కాదు. ఇటువంటి చారిత్రక చిత్రం తీయడంలో నా ఆవేశమేమిటో అది చిత్రం చూసయినా - మీలాంటివారు అందరూ గుర్తించగలిగితే నా ఆశయం ఫలించినట్టే. చిత్రంవిడుదలయాక అది సాధిస్తానన్న ధీమా

ఆ హేట్‌కు చుట్టించారట! అలాగే అప్పటి పోలీసువారి దుస్తులు-బటన్స్-టోపీలు - అప్పటికాలపు యిళ్ళ తలుపులు-అప్పటి బోషాణాలూ అన్నీకూడా 1930 నాటి కాలం దృష్టికి కనుపించేటట్లు సాధించవలసివచ్చిందట! కథలో ఒక సందర్భాన్ని తెనాలి వీధుల్లో షూట్ చెయ్యవలసివుంటే-1930 నాటి రోడ్లకూ యిప్పటి సిమ్మెంటు రోడ్లకూ అతకదు గనుక తెనాలి మున్సిపాలిటీ వారి ఆమోదంమీద యిప్పటి సిమ్మెంటు రోడ్డును అప్పటి మామూలురోడ్డు మాదిరిగా మట్టి అవీ పోయించి షూట్ చేసుకోగల ఏర్పాటు చేసుకున్నారట! కాగా షూటింగు జరిగే పదిరోజుల బాటూ తెనాలి మెయిన్‌రోడ్ మట్టి-కంకర కలసిన రోడ్డుగా మారిపోనున్నది! యీవిధంగా జగ్గయ్య చిత్రీకరణ పద్ధతుల్ని గురించీ-అందుకు అవుతున్న ఖర్చును గురించీ చెబుతుంటే ముచ్చటేసింది.

'త్వరలో చిత్రం విడుదలకానున్నది గనుక (జనవరి 26) తినబోతూ రుచెందుకు. అప్పుడు నా ప్రయత్నంమీద మీరు ఏ అభిప్రాయం చెప్పినా స్వీకరిస్తాను. యీలోగా రకరకాల మనుషులు రకరకాలుగా అనుకోవచ్చు," అన్నారాయన దృఢంగా.

చిత్రంలో జి. వరలక్ష్మి - జగ్గయ్య-జమున - మరొక నాట్యతార (యీ చిత్రంలో యీ పేర్లు వినగానే ఏదో రొమాన్స్‌కూడా వుంటుందని చాలా మంది భావించవచ్చు. కాని అదికూడా చిత్రం ద్వారా స్తేతప్ప ప్రజలు అర్థం చేసుకో

## శ్రీ బి. ఎన్. రెడ్డితో బాతాఖానీ విశేషాలు సినిమాలపై మంత్రుల వైఖరి : నిర్మాతల తరహా : కొత్త నటులతీరు :

(ప్రఖ్యాత కళామూర్తి శ్రీ బి. ఎన్. రెడ్డిగారితో పరిచయ సందర్భంగా శ్రీ గోపాలకృష్ణమూర్తి ఆయననుంచి విన్న వ్యాఖ్యల్ని మా పాఠకుల కోసం వ్రాసి పంపించారు. ఆ అభిప్రాయ వివరాలను సంగ్రహంగా యిక్కడ ప్రచురిస్తున్నాము. సం॥కా॥)

ఇటీవల ఒక సందర్భంగా శ్రీ బి. ఎన్. రెడ్డిగార్ని కలుసుకున్న సందర్భంలో యీనాటి చలనచిత్రకళ మీద తరచుగా ప్రభుత్వమూ - మంత్రులూ సాగిస్తున్న విమర్శల్ని గురించి ఆయన యిలా అన్నారు.

'ఇలా విమర్శిస్తున్న చాలామంది రాజకీయనాయకులకు చలనచిత్రాల గురించిన ప్రథమ పాఠాలుకూడా తెలియవు. చలన చిత్రాల నిరారణలో నేమి, ఆ చిత్రాల కథా నిర్ధారణలో నేమి ఆరితేరిన వారు కాదీ నాయకులు. వారికి ఏమాత్రమూ తెలియని శాఖ (చలన చిత్రాలు) గురించి అదే పనిగా విమర్శించటం తగదు. చలన చిత్రాలు ప్రజలను పాడుచేస్తున్నాయంటున్నారు. ఎలా పాడుచేస్తున్నాయి? కథలు బాగా లేకపోతే, ఈ పెద్దలు తమంత తాముగా కథలను చూపించి నిర్మాతలను ఆయా కథలు తీయమనరాదూ? వీరు చూపించిన కథలు ప్రజలను ఎల్లా 'బాగుచేయాలో' చూపించి తీరాలి.

అయితే ప్రస్తుతం పరిశ్రమలో నిర్మాతలుగా చలమణీకావాలనుకుంటున్నకొంతమందిని దృష్టి పెట్టుకుని-శ్రీ రెడ్డిగారు-

'ఈనాటి నిర్మాతలలో చాలామంది కొద్ది మూల ధనంతో చిత్ర నిర్మాణంలోకి దూకి, చలనచిత్ర పరిశ్రమను ఒక వ్యాపార ఫక్కీలోకి మార్చి లాభాల మీద లాభాలు మూటలు కట్టుకోవాలని చూస్తున్నారు. లాభాలు వద్దని నాఅభిప్రాయం కాదు. కానీ లాభాల అభిప్రాయంతోనే, అనేక లలితకళల సమ్మిశ్రితమైన చలన చిత్రకళ లోకి ప్రవేశించటం వలన 'బాక్సాఫీస్' దృష్టి తప్పనిసరిగా ఏర్పడిపోతోంది. చవకబారు కళలు, కళావిహీనమైన దృశ్యాలు ఈనాటి చిత్రాలలో పూర్తిగా కనిపిస్తున్నాయి. మా తరం నిర్మాతలు లాభాలకు గాక 'కళాత్మక నిర్మాణానికే' ఎక్కువ ప్రాధాన్య మిచ్చారు.

నిర్మాతల మూలధనం తక్కువైనందువల్లనే చవకబారు చిత్రాలు రావటం సంభవిస్తోంది' అన్నారు.

ఫిల్మ్ కార్పొరేషన్ గురించి వ్యాఖ్యానిస్తూ ఆయన 30-40 లక్షల రూపాయల మూలధనంతో ఫిల్మ్ కార్పొరేషన్ అనే దొకటి ఏర్పడితే, దానివల్ల నిర్మాతలకు కొంత పెట్టుబడి లభిస్తుంది. మంచి చిత్రాలను కళాత్మకంగా నిర్మించటానికి అవకాశమూ కలుగుతుంది. ఈ కళాఖండాల వల్ల ప్రజలకు 'విద్య' గరపటం, ప్రభుత్వ సంకల్పం నెరవేరటం అనే ఉపయోగాలు కలుగుతవి' అన్నారు.

పిల్లలకోసం - అనే చిత్రాల్ని గురించి ముచ్చటిస్తూ ఆయన 'బాలల కోసం ప్రత్యేకంగా చిత్రాలు తీయాలని ప్రభుత్వ సంకల్పం. బాలలకోసం ప్రత్యేకంగా చిత్రాలు నిర్మించేవారికి సాయపడటం కూడా ప్రభుత్వ ఉద్దేశ్యమే. కానీ ఈ సంకల్పం ఎంతవరకు నెరవేరింది? లక్షలు లక్షలు రూపాయలు బాలల నిర్మాణం కోసం ప్రత్యేకించారు. … సంబంధిం… విహరించ… జేమిటి?… లలో బ… నంత మా… యోగమేమిటి? … గానీ, వారి విద్యావ్యాసంగాల విషయంలోగాని యీ చిత్రాలు ఎంతవరకు తోడ్పడతాయి?' అని విమర్శించారు.

ఈనాడు హీరో హీరోయిన్‌గా

ప్రేక్షకుల్ని కాస్సేపు ఆకట్టి నవ్వించారు. రేలంగి చెప్పిన హరికథ సన్నివేశం బాగుంది. మరిరెండు సహాయపాత్రలలో గిరిజ, పద్మనాభం కూడా కథకు తోడ్పడ్డారు. సంగీతంలో చెప్పుకోదగ్గ విశేషంలేదు. పాపులర్ అయే పాటలులేవు. కెమెరామేన్ పి. యల్. రాయ్ చిత్రానికి నిజంగా ప్రాణమే పోశారు. ఇంత చక్కని ఫొటోగ్రఫీ తెలుగు చిత్రాల్లో అరుదుగా కనిపిస్తుంది

## ప్రాణ స్నేహితులు

మయూరా ప్రొడక్షన్స్‌వారు నిర్మిస్తున్న తెలుగు సాంఘిక చిత్రం రజనీకాంత్ దర్శకత్వంలో షూటింగు ప్రారంభమై గతనెలలో జరిగిన షెడ్యూలులో సుమారు మూడురీళ్ళ పని పూర్తయింది. దీనికి నిర్మాతలు శ్రీ ఎన్. యింద్రసేనరావు రంగనాయకులు రామకృష్ణ గుప్తాలు.

గతనెల 19 వ తేదీని జరిగిన ప్రారంభోత్సవంలో గవర్నమెంటు స్మాల్ స్కేల్ యిండస్ట్రీస్ సెక్రెటరీ శ్రీ సి. ఎల్. ఎన్. శాస్త్రి కెమెరా స్విచ్ ఆన్ చేయగా సారథీ అధినేత శ్రీ సి. వి. ఆర్. ప్రసాద్ క్లాప్ కొట్టారు. అదేరోజు హైద్రాబాద్‌లోని సారథీ స్టూడియో చూడడానికి వచ్చిన రష్యన్ ఫిలిం డిలిగేషన్‌వారు యీ చిత్రం షూటింగుకు హాజరయారు. శ్రీ వి. జె. శర్మ నృత్య దర్శకత్వంలో నూతనతార శుభశ్రీ నాట్యంతో చిత్రం ప్రారంభించబడింది. ఈ చిత్రంలో శ్యామసుందరరెడ్డి అను నూతన నటుడుకూడా పరిచయమౌతాడు. కాంతారావు కృష్ణకుమారి మాలతి రేలంగి గిరిజ రాజశ్రీ ఛాయాదేవి సి. ఎస్. ఆర్. హరనాథ్ వగైరా నటిస్తున్న యీ చిత్రానికి రచన వీటూరి, సంగీతం ఘంటసాల, కెమెరా జానకిరామ్, ఆర్టు సూరన్న, ఎడిటింగ్ రాధాకృష్ణ.

పెద్ద హీరో హీరోయిన్లైపోవాలని తాపత్రయ పడుతున్నారు. ఈ కోరిక చెడుదేమీకాకపోయినా ఒక సంగతి మాత్రం గుర్తులో ఉంచుకోవాలి. ఈనాటి పెద్ద పెద్ద నటులంతా అనేక సంవత్సరాలు అనేక రకాల పాత్రలు అనేకమంది దర్శకుల సహాయంతో ధరించి ఎంతో శ్రమించారు. నటన … మెళకువలు, నటనలోని కీలకాలు …గా గ్రహించారు. తత్ఫలితంగా … పెద్ద నటీనటులుగా ఖ్యాతి …ంచారు.

…నేటి నూతన నటులకు 'ఇంతకాలం … వుండలేము.' అనే అభిప్రాయం …కటి స్థిరపడి పోయినట్లనిపిస్తోంది. ఎంతో కష్టపడి, ఎన్ని శ్రమలకో ఓర్చి, నటనా కౌశలాన్ని ఎంతగానో పెంపొందించుకొని, అనంతరం కీర్తి

ఈ ప్రశంసలు వినకముందు-అంటే జగ్గయ్య చిత్రం ప్రారంభించినప్పుడు పరిశ్రమలో కొందరు కొందరు కొన్ని కొన్ని రకాల భావించడం జరిగింది. మరి కొందరు పనిగట్టుకుని ఒక ప్రచారాన్నికూడా లేపడం జరిగింది అందుకే అప్పట్లో ఒకరోజున నేను శ్రీ జగ్గయ్యను అడిగేశాను. 'ఏమండీ! మీ పదండి ముందుకు' చిత్రం కేవలం కాంగ్రెస్ పార్టీ ప్రోపగాండాకోసం తీస్తున్నారటగా! నాకూ అలాగే అనిపిస్తోంది. మీరు కాంగ్రెస్ టిక్కట్టుమీద పార్లమెంటు సీటుకు పోటీచేస్తున్న సందర్భంలో అటు కాంగ్రెస్ వర్గాలనుండీ-యిటు ప్రభుత్వంనుండీ తగు సహకార సానుభూతుల్ని ఆశించి వారి మెప్పుకోసం యీ చిత్రం నిర్మిస్తున్నారని కొందరు అనుకుంటున్నారు. మీవంటి కల్చర్‌గల వ్యక్తి కేవలం ఒక రాజకీయ పార్టీని సమర్థించడంకోసం కథ అల్లుకుని చిత్రం తీయడం సమంజసం కాదు. లాభదాయకమూ కాదు. సినిమాల్లో రాజకీయ ప్రోపగాండాలను చూసి ప్రజలు విశ్వసించి డబ్బిస్తారనుకుంటున్నారా మీరుకూడా? పోతే కొందరు కాంగ్రెస్ వాళ్లు సంతోషించవచ్చు తప్పితే ఆవిధమైన కథ ఎవరికీ లాభదాయకంకాదు' అన్నాను సున్నితంగా సునితంగా.

జగ్గయ్యది ఒకవిధమైన స్వభావం. ఆ స్వభావంలో ఎప్పుడూ ఏదో చక్కని చిరునవ్వు నిష్కల్మషతా చిందులు త్రొక్కుతూ వుంటాయి. ఎవరేనా తనను గట్టిగా విమర్శించినా అదే నవ్వు. బాగా పొగిడినా అదేనవ్వు. 'ఊ!-యింకా' అన్నారు - అలాగే నవ్వుతూ. 'అంతే. చెప్పేశాను' అన్నాను నేను.

'అందుకే అలాటివాళ్ళకూ ఆ అనుమానాలకూ సమాధానంగానే నా తొలి ప్రకటన దినపత్రికలో ప్రకటించాను. అది చదివితే అర్థం కాలేదా మీకు? అన్నారు.

'1930 జాతీయోద్యమ పోరాటాన్ని గురించీ-ఆ పోరాటంలో బలి అయిన విభిన్న మార్గాలను అనుసరించిన వీరుల్ని దృష్టిలో పెట్టుకుని-అప్పటి చరిత్ర ఏది వుందో దాన్ని మాత్రమే నేను యీ కథలో ప్రెజెంట్ చేస్తున్నాను. ఈ కథ ఫలానా పార్టీ ప్రోపగాండాకు చెందిన కథ అని చిత్రం చూస్తే ఎలా అనుకోగలరో చూద్దాం. రాగాపోగా అప్పటి స్వతంత్ర పోరాటంలో యిప్పుడున్న పార్టీలేవీ లేవు. అంతా ఒకే పార్టీ. ఒకే పోలసీ. ఒకే పోరాటం. అందరి ధ్యేయమూ ఒకటే. మైనది. హింసావాది. దాని తో నే స్వతంత్ర్యాన్ని కాంక్షిస్తాడు. ఇందులో మాత్రంపవిత్ర దృక్పథమేకదా వున్నది అప్పటి బోసు, భగత్ సింగ్, చంద్రశేఖర్, అజాద్ వగైరాలందరూ యీ పాత్రలో మీకు కనిపించాలనే నాఉద్దేశం. ఇది ఒక పార్టీపై పక్షపాతంతో అల్లిన కథ ఎలా అవుతుంది. అప్పటి చరిత్రను (1930) యధాతథంగా కళ్ళకుకట్టి చూపడమే నా ఉద్దేశంగాని మరొకటి కాదు. ఇటువంటి చారిత్రక చిత్రం తీయడంలో నా ఆవేశమేమిటో అది చిత్రం చూసయినా - మీలాంటి వారు అందరూ గుర్తించగలిగితే నా ఆశయం ఫలించినట్టే. చిత్రంవిడుదలయాక అది సాధిస్తానన్న ధీమా నాకుంది.' అన్నారు మరికొంత కథా వివరణ యిస్తూ.

'అందుకే నా ఆవేశానికి తగినట్లు-నా భావాల వేగానికి - అనుభూతికి తగినట్టు యింకొకరిచేత రచన చేయించుకోవడం చాలదనే వుద్దేశంతో నేనే యీ చిత్రానికి సంభాషణలు వ్రాసి పాత్రల్ని నడిపిస్తున్నాను. మరొక రచయితను పెడితే-నా భావాలకు ఆవేశాభిరుచులకు ఎక్కడ ఏమాటలో చిన్న తేడా వచ్చినా నా దృక్పథమే మారిపోయినట్లవుతుందిగదా' అన్నారు తన సహజసిద్ధమైన ఆవేశంతో నాకేసి చూస్తూ.

'చిత్రం విడుదలకాకుండా వివరించి చెప్పి-ఎంత చెప్పినా-ఒకర్ని కన్విన్స్ చెయ్యాలని నాకు లేదు. విడుదలయాక మాత్రమే అందరి నిర్మొగమాటమైన తీర్పునూ ఆశిస్తాను' అన్నారు.

ఈ చిత్రం నిర్మించడంలో తను పడుతున్న సాధకబాధకాల్ని గురించి నవ్వుతూ ముచ్చటిస్తూ ఆయన 'యిది నిర్మించడం నేననుకున్నంత సులువుగా కనిపించడంలేదు. అయినా ఎక్కడికక్కడ అన్నీ-ఎంత ఖర్చైనా సాధించుకువస్తున్నాను' అంటూ ఆయన కొన్ని కొన్ని చిన్నవిషయాలలో తీసుకుంటున్న చారిత్ర్యక విశేషాల్ని గురించి చెప్పినప్పుడు నాకు నవ్వూ ఆశ్చర్యమూకూడా కలిగాయి.

చిత్రంలో పోలీస్ ఆఫీసరుగా నటిస్తున్న గుమ్మడికి ఒక హాట్ ఆకాలంలోది కావలసివచ్చిందట. ఎలాగో కష్టపడి ఒక రిటైర్డు ఆఫీసర్ని కలుసుకుని ఆ పాతకాలపు హేట్ సంపాదిస్తే దానికి చుట్టూ వుండవలసిన ప్రత్యేకత గల రిబ్బన్ లేకపోయిందట! చివరికి ఆమాదిరిది మరో రిటైర్డు ఆఫీసరుదగ్గర తెచ్చి మొదటి ఆఫీసరుచేత స్వయంగా కరణ పద్ధతుల్ని గురించీ-అందుకు అవుతున్న ఖర్చును గురించీ చెబుతుంటే ముచ్చటేసింది.

'త్వరలో చిత్రం విడుదలకానున్నది గనుక (జనవరి 26) తినబోతూ రుచెందుకు. అప్పుడు నా ప్రయత్నంమీద మీరు ఏ అభిప్రాయం చెప్పినా స్వీకరిస్తాను. యీలోగా రకరకాల మనుషులు రకరకాలుగా అనుకోవచ్చు,' అన్నారాయన దృఢంగా.

చిత్రంలో జి. వరలక్ష్మి - జగ్గయ్య-జమున - మరొక నాట్యతార (యీ చిత్రంలో యీ పేర్లు వినగానే ఏదో రొమాన్స్‌కూడా వుంటుందని చాలామంది భావించవచ్చు. కాని అదికూడా చిత్రం చూస్తేతప్ప ప్రజలు అర్థంచేసుకోలేరు. ఇందులో నిజానికి రొమాన్సే లేదు) గుమ్మడి-హేమలత -రమణారెడ్డి-కాంగ్రెస్ పిచ్చాడిగా రామకోటి వగైరాలు నటిస్తున్నారు.

## వాగ్దానం సమీక్ష

నాగేశ్వరరావు పాత్రను చూస్తుంటే ఏ రోజులుమారాయి చిత్రమో నమ్మినబంటు చిత్రమో చూస్తున్నట్టుగా ఉండేగాని (పాపం శమించుగాక! వాటిలో బూతు ప్రసంగాలు లేవు) శరత్ బాబు ఉదాత్తవైఖరి కనిపించదు. ఈ లోటు ఎంత మాత్రం నటుడిది కాదని ముందే చెప్పాను. ఆత్రేయ భావాల మేరకు ఆయన లోటు అణుమాత్రం లేదు. అలాగే కృష్ణకుమారి కూడా. శరత్ బాబు పాత్రను మరచిపోయి యీ పాత్రను చూస్తే ఆమె అత్యుత్తమంగా దర్శకుడిచ్చిన పాత్ర పోషించిన చిత్రాలలో యిది ఒకటి అనక తప్పదు. పాత్రానుగుణంగా లేక పాత్రనే దెబ్బ తీసినా ఆ మేకప్‌లోనూ శృంగారంలోనూ మాత్రం ఆమె మిలమిలా మెరిసిపోతూ సంపూర్ణ సర్వాంగసుందరిగా కనిపించింది.

ఇంత అందం-యీ వయస్సూ - యీ సొగసూ గల తారలు అరుదు అనిపించుకుంది. కాగా దర్శకుడి భావాలతో పోల్చిచూస్తే కృష్ణకుమారి నటిగా అగ్రతాంబూలం అందుకుంది.

ఇంక విలన్‌గా నటించిన గుమ్మడి నటన చరిత్రను సృష్టించుకుంది అనక తప్పదు. అతి సౌమ్యుడుగా కనిపించే పరమ దుర్మార్గుడుగా ఆయన నటన పరాకాష్ట నందుకుంది, ఆయన కుమారుడి పాత్రలో చలంకూడా ఫరవాలేదనిపించుకున్నాడు.

హాశ్య నటీనటులు సూర్యకాంతం-రేలంగి తమ ప్రతిభను పాత్రలు చిన్నవైనా పసందుగా ఒలికించి-చిరాకుపడే ప్రేక్షకుల్ని కాస్సేపు ఆకట్టి నవ్వించారు. రేలంగి చెప్పిన హరికథ సన్నివేశం బాగుంది. మరిరెండు సహాయ పాత్రలలో గిరిజ, పద్మనాభం కూడా కథకు తోడ్పడ్డారు. సంగీతంలో చెప్పుకోదగ్గ విశేషంలేదు. పాపులర్ అయే పాటలులేవు. కెమెరామేన్ పి. యల్. రాయ్ చిత్రానికి నిజంగా ప్రాణమే పోశారు. ఇంత చక్కని ఫొటోగ్రఫీ తెలుగు చిత్రాల్లో అరుదుగా కనిపిస్తుంది మనకు.

మొత్తంమీద యీ చిత్రం శరత్ బాబు కథ కొంత-ఆత్రేయగారి వైత్యం కొంతగా తయారై అటు క్లాస్‌కూ నచ్చక యిటు మాస్‌కూ పట్టక సామాన్యంగా సాగుతోంది.

---

కొద్ది మూల ధనంతో చిత్ర నిర్మాణంలోకి దూకి, చలనచిత్ర పరిశ్రమను ఒక వ్యాపార ఫక్కీలోకి మార్చి లాభాల మీద లాభాలు మూటలు కట్టుకోవాలని చూస్తున్నారు. లాభాలు వద్దని నాఅభిప్రాయం కాదు. కానీ లాభాల అభి[illegible]ప్రత్యేకంగా చిత్రాలు నిర్మించేవారికి సాయపడటం కూడా ప్రభుత్వ ఉద్దేశ్యమే. కానీ ఈ సంకల్పం ఎంతవరకు నెరవేరింది? లక్షలు లక్షలు రూపాయలు బాలల నిర్మాణంకోసం ప్రత్యేకించారు. [illegible] సంబంధిం[illegible] విహారిం[illegible] జేమిటి? [illegible] అలో [illegible] నంత మా[illegible] యోగమేమిటి? [illegible] గానీ, వారి విద్యావ్యాసంగాల విషయంలోగాని యీ చిత్రాలు ఎంతవరకు తోడ్పడతాయి?' అని విమర్శించారు.

ఈనాడు హీరో హీరోయిన్స్‌గా తెరమీదకు వస్తున్న కొత్తవార్ని గురించి మథనపడుతూ ఆయన 'చలన చిత్రపరిశ్రమలోకి అనేకమంది నూతన నటీనటులు ప్రవేశించటం ముదావహమే. అయితే ప్రస్తుతం ప్రవేశించిన ఈ నటీనటులు ఒక్కసారి అమాంతంగా పెద్ద నాటి పెద్ద పెద్ద నటులంతా అనేక సంవత్సరాలు అనేక రకాల పాత్రలు అనేకమంది దర్శకుల సహాయంతో ధరించి ఎంతో శ్రమించారు. నటన[illegible]లో మెళకువలు, నటనలోని కీలకాలు [illegible]గా గ్రహించారు. తత్ఫలితంగా [illegible]ద్ద పెద్ద నటీనటులుగా ఖ్యాతి [illegible]ందారు.

[illegible]నేటి నూతన నటులకు 'ఇంతకాలం [illegible]న వుండలేము,' అనే అభిప్రాయం [illegible]కటి స్థిరపడిపోయినట్లనిపిస్తోంది. ఎంతో కష్టపడి, ఎన్ని శ్రమలకో ఓర్చి, నటనా కౌశలాన్ని ఎంతగానో పెంపొందించుకొని, అనంతరం కీర్తికాంత క్రీగంటి చూపులు పొందటానికి ప్రయత్నించాలిగాని, మొదటే నాలుగైదు చిత్రాల్లో హీరో హీరోయిన్లుగావేసి ప్రజల మెప్పు పొందలేక అధోగతి పాలవటం విచారకరం' అన్నారు.



Edited and Pubished by K. K Sarma 29 Poes Road Madras-18, and Printed by V. Kuppuswamy Chetty Bharatmata Press 39 Andreson Street. Madras-1